RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

తెలుగు దినపత్రిక...

VASTHAVA TELANGANA NEWS PAPER




ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ సంపుటి : 11 సంచిక : 225 పేజీలు : 8 వెల: రూ : 2 శనివారం,13 - జనవరి 2024

# 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం





## 19న సీఎం జగన్ చేతుల మీదుగా ప్రారంభం.

వాస్తవ తెలంగాణ న్యూస్ : విజయవాడ నగరంలో పీబ్ల్యూడి గ్రౌండ్ 400 కోట్ల రూపాయలతో నిర్మించిన డా.బీఆర్ అంబేద్కర్ స్మారక స్మృతివనం అతి త్వరలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరగనుంది. ఇప్పటికే అంబేద్కర్ స్మృతి వనం పనులు పూర్తి అవ్వగా ప్రారంభోత్సవానికి శ-రవేగంగా పనులు పూర్తి చేస్తున్నారు.ప్రపంచ దేశాలు గర్వించదగ్గ మహా మనిషి, భారత రత్న డాక్టర్ బాబా సాహెబ్ బీఆర్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహా విష్కరణకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వేదికగా మారింది. హిందువుల పెద్ద పండగ సంక్రాంతి సంబరాలకు కొనసాగింపుగా జనవరి 19వ తేదీన విజయవాడ నగరంలోని బీడబ్ల్యూడి గ్రౌండ్లో ఏర్పాటు చేసిన 125 అడుగుల భారీ విగ్రహ ఆవిష్కరణ చేయనున్నారు.బలుగు, బలహీన వర్గాలకు అండగా, ఆశజ్యోతిల వెలిగిన, బీసీ, ఎస్టీ, ఎస్సీ సహా ఇతర వర్గాల ప్రజల సమాన హక్కుల కోసం పోరాడి, భారత రాజ్యాంగాన్ని లిఖించడంలో డా. బీఆర్. అంబేద్కర్ ప్రధాన పాత్ర పోషించారు. ఈ నేపథ్యంలో ఆయన విగ్రహ అవిష్కరణ రోజును రాష్ట్ర పండుగగా జరుపుకోవాలని బీసీ రాష్ట్ర అధ్యక్షుడు మారేష్ పిలుపిచ్చారు. బీసీ, ఎస్టీ, ఎస్సీ .. ఇతర వర్గాల ప్రజల తరపున ఉత్తరాంధ్ర రాష్ట్రంలో బీసీ, ఎస్టీ, ఎస్సీ మరియు బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడిన సంఘ సంస్కర్త జ్యోతిరావు పూలె విగ్రహ ఏర్పాటు చేయాలనీ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి కోరినట్లు తెలిపారు.రాష్ట్రంలో అతి పెద్ద విగ్రహ ఆవిష్కరణ ఇప్పటి వరకు ఏ రాజకీయ నాయకుడు కూడా చేయలేదు. మనసున్న ముఖ్యమంత్రి.ఎస్టీ, ఎస్సీ మరియు బలహీన వర్గాల ప్రియతమ నేత వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి 125 అడుగుల డా. బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయటం చాలా సంతోషంగా ఉందని బీసీ రాష్ట్ర సెల్ సభ్యుడు .. బెజవాడ రూరల్ అధ్యక్షుడు బెజవాడ గణేష్ అన్నారు.

## టీఎస్‌పీఎస్సీ చైర్మన్, సభ్యుల నియామకానికి నోటిఫికేషన్ విడుదల




హైదరాబాద్ ,వాస్తవ తెలంగాణ న్యూస్ : టీఎస్‌పీఎస్సీలో ఖాళీగా ఉన్న చైర్మన్, సభ్యుల నియామకానికి నోటిఫికేషన్ విడుదలైంది. అర్హులైన అభ్యర్థులు ఈ నెల 18వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ రిలీజ్ చేసింది. అర్హులైన అభ్యర్థులు www.telangana.gov.in వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు నమూనా పత్రాలను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని సూచించింది. ఆ దరఖాస్తులను ఈ నెల 18వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు secy-ser-gad@telangana.gov.in మెయిల్‌కు పంపించవచ్చని పేర్కొంది. ఎస్‌పీఎస్సీ చైర్మన్, సభ్యుల పదవులకు కావాల్సిన అర్హతలు, ఇతర వివరాలను ఈ వెబ్‌సైట్ ద్వారా తెలుసుకోవచ్చని తెలిపింది.మరో టీఎస్‌పీఎస్సీ సభ్యురాలు రాజీనామా తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్సీ) సభ్యురాలు సుమిత్ర ఆనంద్ తనోబా తన పదవికి రాజీనామా చేశారు. ప్రభుత్వం మారడం.. ఇటీవల జరుగుతున్న పరిణామాల నేపథ్యంలో కలత చెందిన ఆమె శుక్రవారం గవర్నర్‌కు తన రాజీనామా లేఖను పంపించారు. వ్యక్తుల కారణంగా వ్యవస్థపై మచ్చ పడిందని జరిగిన దుష్పరిణామాలకు సభ్యులుగా తమ ప్రమేయం ఏమీ లేదని అయినా కమిషన్ మార్పే ప్రక్షాళన అనే స్థాయిలో జరిగిన ప్రచారం తీవ్రంగా బాధించిందని సుమిత్రానంద్ అన్నారు. ఉద్యోగ నామ సంవత్సరం అనుకున్న సంవత్సరమే ఎన్నికల సంవత్సరం కావడం వల్ల తాము ఉద్యోగ నియామక ప్రక్రియను సజావుగా జ ర వ లే క పో య ా వ ు ని సుమిత్రానంద్ విచారం వ్యక్తం చేశారు.ఇప్పటికే టీఎస్‌పీఎస్సీ చైర్మన్ డాక్టర్ బీ జనార్ధన్‌రెడ్డి, సభ్యులు బండి లింగారెడ్డి, ఆర్ సత్యనారాయణ, కారం రవీందర్‌రెడ్డిలు రాజీనామాలు సమర్పించారు. వీరి రాజీనామాలను ఇటీవలే గవర్నర్ ఆమోదించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో రాజీనామా చేయాలని నిర్ణయించుకున్న సుమిత్ర ఆనంద్ తనోబా శు క్రవారం టీఎస్‌పీఎస్సీ కార్యాలయానికి చేరుకుని, తన సిబ్బంది ద్వారా గవర్నర్‌కు రాజీనామా లేఖను పంపించారు. ప్రస్తుతం కోట్ల అరుణకుమారి ఒక్కరే కమిషన్ సభ్యురాలిగా కొనసాగుతున్నారు.

## ఓటమి మాకు కొత్తేమీ కాదు..

## స్పీడ్ బ్రేకర్ లాంటిదే.. కేటీఆర్



కాంగ్రెస్ పార్టీ ఇచ్చింది ఆరు గ్యారంటీలు కాదు.. 420 హామీలు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ అన్నారు. అసెంబ్లీలో కాంగ్రెస్ విమర్శలను, ఆరోపణలను ధీటుగా తిప్పికొట్టామని చెప్పారు. ఇక స్వయంగా కేసీఆరే అసెంబ్లీకి వస్తే పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించలేరు అని అన్నారు. పార్లమెంటు ఎన్నికల సన్నాహక సదస్సుల్లో భాగంగా భువనగిరి నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు ఇవాళ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో పాటించాల్సిన విధివిధానాలపై దిశానిర్దేశం చేశా-రు.ఈ సమావేశాలకు హాజరైన కేటీఆర్.. ప్రజలు తప్పుచేశారని అనడం సరైంది కాదని.. పార్టీ నాయకులు అలా మాట్లాడకూడదని హితవుపలికారు. రెండుసార్లు బీఆర్ఎస్‌ను గెలిపించింది కూడా మన ప్రజలే అని స్పష్టం చేశారు. బీఆర్ఎస్‌ను ప్రజలు నిర్ద్వందంగా తిరస్కరించలేదని అన్నారు. చాలా చోట్ల స్వల్ప తేడాతోనే ఓడిపోయామని గుర్తు చేశారు. ఓటమిని సమీక్షించుకుని రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో రెట్టించిన ఉత్సాహంతో పాల్గొందామని పిలుపునిచ్చారు. భువనగిరి సీటుతో సహా మెజారిటీ స్థానాలను సాదిద్దామని అన్నారు. ప్రజలు ఫలితాల్లో భిన్నత్వాన్ని చూపించారని.. ఎందుకిలా జరిగిందో విశ్లేషించుకుందామని వ్యాఖ్యానించారు. సమీక్షలో వెల్లడైన అభిప్రాయాలను ఏరోజుకారోజు కేసీఆర్‌కు నివేదిస్తున్నామని తెలిపారు.నూతన ప్రభుత్వానికి సంపూర్ణ సహకారం అందించాలని అనుకుంటే.. కాంగ్రెస్ రెచ్చగొట్టే వైఖరిని ప్రదర్శిస్తోందని కేటీఆర్ తెలిపారు. కుదురుకునే ప్రయత్నం మానేసి ఎలాగోలా కాలం వెళ్లదీయాలని కొత్త ప్రభుత్వం ఎత్తుగడ వేసిందని అన్నారు. అధికారం కోసం అలవిగాని హామీలిచ్చి.. ఇవాళ అమలు చేయలేక చేతులెత్తేస్తున్నారని విమర్శించారు. ప్రజల దృష్టి మ-రల్చేందుకే శ్వేతపత్రాల పేరుతో నాటకాలడుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ నాటకాలను ప్రజలు గమనిస్తున్నారని చెప్పారు. అసెంబ్లీలో కాంగ్రెస్ విమర్శలు, ఆరోపణలను తిప్పికొట్టామని.. ఇక స్వయంగా కేసీఆర్ అసెంబ్లీకి వస్తే పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించలేరని అన్నారు.రైతుబంధు రాక, కరెంటు కోతలతో గ్రామాల రైతులు, ప్రజలు అసహనంతో ఉన్నారని కేటీఆర్ తెలిపారు. నిరుద్యోగ భృతి, పాలమూరు-రంగారెడ్డి జాతీయ హోదాలపై ప్రభుత్వం నాలుక మడతేసిందని కేటీఆర్ విమర్శించారు. యాసంగి వరి నాట్లకు ఎదురుచూస్తున్న రాష్ట్ర రైతాంగాన్ని ఆదుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి సూచించారు. రైతుబంధు ఆపేయడం కాంగ్రెస్ ప్రభుత్వ రైతు వ్యతిరేక ధోరణికి నిదర్శనమని అన్నారు. రైతు రు-ణమాఫీ, పింఛన్ల పెంపును డిసెంబర్ 9 వరకు అమలు చేస్తామని అన్నారని.. ఏమైందని ప్రశ్నించారు.ఓటమి తమకు కొత్తేం కాదని.. అది స్పీడ్ బ్రేకర్ వంటిదేనని కేటీఆర్ స్పష్టం చేశారు. ప్రభుత్వ ప్రజావ్యతిరేక వైఖరులను ఎప్పటికప్పుడు ఎండగడుతూ నిలదీయాలని సూచించారు. కారు షెడ్డుకు పోలేదని.. సర్వీసింగ్‌కు మాత్రమే వెళ్లిందని కేటీఆర్ అన్నారు. పదేండ్లపాటు విరామమెరుగక పనిచేసిన కారు.. మరింత స్పీడ్‌గా వెళ్లేందుకు సర్వీసింగ్‌కు పోయిందని వ్యాఖ్యానించారు.. రాబోయే పార్లమెంటు, స్థానిక ఎన్నికల్లో జయకేతనం ఎగురవేసేలా సత్తా చాటాలని పిలుపునిచ్చారు.రాష్ట్రంలో కాంగ్రెస్‌కు సరైన ప్రత్యామ్నాయం బీఆర్ఎస్సే అని వ్యాఖ్యానించారు.

## 1,000 దాటిన జేఎన్.1 కేసులు..



### 16 రాష్ట్రాలకు పాకిన కొత్త వేరియంట్

ప్రపంచ వ్యాప్తంగా కరోనా కొత్త వేరియంట్ (%జశీతీశీఖ చీవఱ ఖుతీఖుత్%) డేంజర్ బెల్స్ మోగిస్తోంది. నెలన్నరలోపే ఈ వైరస్ ఏకంగా 50 దేశాలకు పాకింది. ఇక భారత్‌లోనూ కొత్త వేరియంట్ చాపకింద నీరులా విస్తరిస్తోంది. తాజాగా దేశంలో జేఎన్.1 (%జీచీ%.1) కేసులు వెయ్యి దాటాయి. ఈ వైరస్ తాజాగా ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి కూడా పాకింది. దీంతో మొత్తం 16 రాష్ట్రాలకు ఈ వైరస్ వ్యాపించినట్లు ఇన్సాకాగ్ వెల్లడించింది.ఇండియన్ సార్స్ కోవ్ 2 జెనోమిక్స్ కన్సార్టియం (%×చీూజూ+%) తెలిపిన వివరాల ప్రకారం.. జనవరి 11వ తేదీ వరకూ దేశంలో 1,013 జేఎన్.1 కేసులు బయటపడ్డాయి. అత్యధికంగా కర్ణాటకలో 214 కేసులు వెలుగు చూశ-ాయి. ఆ తర్వాత మహారాష్ట్రలో 170, కేరళలో 154, ఆంధ్రప్రదేశ్‌లో 189, గుజరాత్‌లో 76, గోవాలో 66, తెలంగాణలో 32, రాజస్థాన్‌లో 32, ఛత్తీస్‌గఢ్‌లో 25, తమిళనాడులో 22, ఢిల్లీలో 16, ఉత్తరప్రదేశ్‌లో 6, హర్యానాలో ఐదు, ఒడిశాలో మూడు, పశ్చిమ బెంగాల్‌లో రెండు, ఉత్తరాఖండ్‌లో ఒక కేసులు నమోదైంది.మరోవైపు %దీూ% 2.86 రకానికి చెందిన ఈ జేఎన్.1 ఉపరకాన్ని ప్రత్యేకమైన 'వేరియంట్ ఆఫ్ ఇంట్రెస్ట్'గా ప్రపంచ ఆరోగ్య సంస్థ వర్గీకరించిన విషయం తెలిసిందే. దీని వ్యాప్తి వేగంగా ఉన్నప్పటికీ.. ముప్పు తక్కువేనని స్పష్టం చేసింది. ప్రస్తుతం దేశంలో ఈ రకం కేసులు పెరుగుతున్నప్పటికీ ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని కేంద్ర ఆరోగ్య శాఖ అధికారులు చెబుతున్నారు. అయితే, ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు.ఇదిలా ఉండగా.. దేశంలో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గత 24 గంటల వ్యవధిలో 609 కరోనా కొత్త కేసులు బయటపడ్డాయి. తాజా కేసులతో కలిపి దేశంలో యాక్టివ్ కేసుల సంఖ్య 3,368 కి చేరింది. ఇక నిన్న ఒక్కరోజే మూడు మరణాలు నమోదయ్యాయి. కేరళలో ఇద్దరు, కర్ణాటకలో ఒకరు కొవిడ్ కారణంగా ప్రాణాలు కోల్పోయారు. దీంతో మహమ్మారి కారణంగా మరణించిన వారి సంఖ్య 5,33,412కి చేరింది. ఇక కరోనా వైరస్ నుంచి దేశవ్యాప్తంగా ఇప్పటి వరకూ 4,44,84,162 మంది కోలుకున్నారు.

# భీముని కుంట చెరువు అలుగును పరిశీలించిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ



కూకట్ పల్లి (వాస్తవ తెలంగాణ ) : శేరిలింగంపల్లి నియోజకవర్గ సంతులిత, సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా ముందుకు వెళుతున్నాం అని, ఎమ్మెల్యే గాంధీ అన్నారు దశల వారిగా అభివృద్ధి పనులు చేపడుతామని, అసంపూర్తి గా మిగిలిపోయిన పనులు త్వరలోనే పూర్తి చేస్తామని, కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు కాలనీ వాసులు, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ,సమస్యలను పరిగణలోకి తీసుకోని ,వారి విజ్ఞప్తి మేరకు కాలనీ లలో స్వయంగా ఇంటిటికి తిరుగుతూ ప్రజల నుండి తెలుసుకొని సత్వర పరిష్కారమే గా ధ్యేయంగా పనిచేస్తామని ,ప్రజల నుండి వచ్చిన విజ్ఞప్తుల ను పరిగణలోకి తీసుకొని త్వరితగతిన సమస్యలను పరిష్కరించి ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూస్తామని తెలియచేసారు. హైదర్ నగర్ డివిజన్లోని జల వాయు విహార్ ,హెచ్ ఎమ్ టీ హిల్స్ శాతవహన నగర్ కాలనీ ల నుండి వచ్చే మురుగు నీరు భీముని కుంట చెరువు లో కలవకుండా ప్రత్యేక చర్యలను తీసుకుంటామని ప్రత్యేక పైప్ లైన్ ద్వారా మురుగు నీరు మళ్లింపు చర్యలను త్వరలోనే చేపట్టి చెరువు కలుషితం కాకుండా చేస్తామని, చెరువును సుందరవనంగా తీర్చిదిద్దుతామనారు ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. చెరువులో మురుగు నీరు(డ్రైనేజీ) కలవడం వలన చుట్టూ పక్కల కాలనీ వాసులు ,ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు అని,ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా అన్ని రకాల చర్యలను తీసుకుంటామని ఎమ్మెల్యే గాంధీ గారు తెలియచేసారు. భీమునికుంట చెరువు అలుగు ను పరిశీలించి ,అలుగు వద్ద చెత్త , చెదారం పెరుకుపోవడం వలన నీటి ప్రవాహం సాఫీగా సాగక, మురుగు నీటి వ్యవస్థ తో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు అని , అలుగు వద్ద పెరుకపోయిన చెత్త చెదారం ను వెంటనే జేసీబీ సహాయంతో అలుగు వద్ద పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించడం జరుగుతుంది అని , పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులకు లేకుండా చూడాలని , నీటి ప్రవాహం సాఫీగా సాగేలా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే గాంధీ గారు అధికారులకు తెలియచేసారు.అదేవిధంగా కాలనీల అభివృద్ధి కి కృషి చేస్తానని కాలనీ అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని,కాలనీ వాసుల విజ్ఞప్తి మెరకు డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని త్వరలోనే పనులు ప్రారంభించి కాలనీ వాసులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూసామని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్ రావు ఇరిగేషన్ అధికారులు ఏ ఈ విశ్వం , జలమండలి అధికారులు డీజీఎమ్ వెంకటేశ్వర్లు, మేనేజర్ ప్రశాంతి, వర్క్ ఇన్స్పెక్టర్ మహాదేవ్ నాయకులు పోతుల రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

# యావత్ ప్రపంచ యువతకి ఆదర్శ పురుషుడు స్వామి వివేకానంద





## కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్

ఉప్పల్ , జనవరి 12 ( వాస్తవ తెలంగాణ ): స్వామి వివేకానంద 161వ జయంతిని పురస్కరించుకొని ఉప్పల్ వివేకానంద యూత్ అసోసియేషన్ చాకలి బస్తి లో ఉన్న వారి విగ్రహానికి పూలమాలవేసి కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ యావత్తు ప్రపంచానికి భారతదేశ గొప్పతనాన్ని చాటి చెప్పిన మహనీయుడు ఆదర్శ పురుషుడు, యువతకు మార్గదర్శకుడు స్వామి వివేకానంద అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ , కొండల్ రెడ్డి, పిట్టల నరేష్, ప్రధాన కార్యదర్శి కొక్కొండ జగన్,చేర్యాల శ్రీనివాస్, సకినాల ప్రసాద్, ఎండి గౌస్ ,డివిజన్ యూత్ అధ్యక్షుడు రాజు,బూత్కూరి నవీన్ గౌడ్, సురేష్, నేత, సాయి గౌడ్, అనిల్, శ్రీను, రాజు, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

# హామీల అమలెప్పుడు అంటూ అడిగిన మాజీ మంత్రి హరీష్ రావు





మనోహరబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ఆద్యుడు మన మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ అని మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు.మనోహరాబాద్ మండలం జీడిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహం ఆవిష్కరణ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా హాజరై జడ్పీ చైర్మన్ హేమలత గౌడ్, మాజీ కార్పొరేషన్ చైర్మన్ లు ప్రతాప్ రెడ్డి, ఎలక్షన్ రెడ్డి, రాష్ట్ర సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి లతో కలిసి మాజి మంత్రి తన్నిరు హరీష్ రావు విగ్రహ ఆవిష్కరణ చేశారు. అనంతరం మాట్లాడుతూ కెసిఆర్ చేసిన అభివృద్ధి వల్లే రాష్ట్రంకు దేశంలో గుర్తింపు వచ్చిందని అన్నారు. సాధ్యం కాని హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని ప్రజా సంక్షేమ పథకాలు అందించడం కాంగ్రెస్ తో కాదని మల్లి రాష్ట్రానికి మన కెసిఆర్ సారద్యం ఎంతో దూరం లో లేదని అన్నారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షులు మహిపాల్ రెడ్డి,పాక్స్ చైర్మన్ మెట్టు బాలకృష్ణ రెడ్డి,తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ రవీందర్ గౌడ్, వైస్ ఎంపీపీ విఠల్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పూరం మహేష్,సర్పంచ్ రేఖ మల్లేష్,ఎంపీటీసీ స్వర్ణలత,ఉప సర్పంచ్ ల ఫోరమ్ నాయకులు రేణుకుమార్, మండల ఫోరం అధ్యక్షుడు మన్నే దర్మేందర్, శ్రీహరి, కర్ణాకర్ రెడ్డి ,జావీద్ పాషా,నాయకులు రవి,గణేష్,సాయి, గ్రామ ప్రజలు , మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# స్వామి వివేకానంద ను యువత స్ఫూర్తి గా తీసుకోవాలి.

## జిల్లా కలెక్టర్ రాజర్షి షా .

(మెదక్,వాస్తవ తెలంగాణ న్యూస్) :స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని జిల్లా యువజన మరియు క్రీడా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై



స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతు "లక్ష్యం వైపు ఉన్న శ్రద్ధ ఆసక్తి లక్ష్యసాధన వైపు కూడా చూపించాలి అదే విజయ రహస్యం" అన్నా వివేకానందుని మాటలు గుర్తు చేశారు. స్వామి వివేకానంద గురువుగారి కోరిక మేరకు అమెరికాకు వెళ్లి అక్కడ హిందూ మత ప్రాశస్త్యం గురించి ఎన్నో ఉపన్యాసాలు చేశాడని ,అతని వాగ్దాటికి ముగ్దులైన అమెరికా ప్రజానీకం బ్రహ్మరథం పట్టిందని అందుకే ఆయనను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్లాలని యువతను ఉద్దేశించిఅన్నారు. అనంతరం నిరుద్యోగులైన యువతి యువకుల కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన



స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ ద్వారా బ్యూటిషన్, టైలరింగ్ సి. సి. టీవీ రిపేర్, మొబైల్ సర్వీసింగ్, కంప్యూటర్ కోర్సులలో శిక్షణ ఇస్తున్నామన్నారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా అందరికీ ఉద్యోగ అవకాశాలు రావడం చాలా కష్టమని స్వయం ఉపాధి ద్వారా ఎంతో అభివృద్ధి చెందవచ్చు అన్నారు. అనంతరం శిక్షణ పొంది పరీక్ష రాసి ఉత్తీర్ణులైన 142 మంది యువతీ యువకులకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వేంకటేశ్వర్లు , %ఎతీశీ% పద్మ శ్రీ, జిల్లా అధికారి జయరాజ్ ,జిల్లా యువజన మరియు క్రీడా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# సర్వేనెంబర్ ఒక వెయ్యి రెండు అక్రమ మట్టి తరలింపు పై చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారికి వినతి పత్రం అందజేత





## -రెవిన్యూ అధికారికి బిజెపి ప్రజలు వినతి పత్రం అందజేయడం జరిగింది

జిన్నారం, వాస్తవ తెలంగాణ న్యూస్:సంగారెడ్డి జిల్లా జిన్నారం మండల కేంద్రంలో ప్రభుత్వ భూముల నుంచి అక్రమంగా మట్టిని ఫంక్షన్ హాల్ తరలిస్తున్న పట్టించుకోని రెవిన్యూ అధికారులు ఒక వెయ్యి రెండు సర్వే నెంబర్ఉట్లా గ్రామపంచాయతీ పరిధిలోని ఉన్న ఫంక్షన్ హాల్ కు అక్రమంగా సుమారు మూడు వేల ట్రిప్పుల రాత్రి పగలు తేడా లేకుండా అక్రమంగా రవాణా చేసిన పట్టించుకునే నాధుడే కరువయ్యారు రెవెన్యూ అధికారికి ఆర్ఐ జయప్రకాష్ నారాయణ కు తెలుపగా మాకు ఎటువంటి సంబంధం లేదని అంటున్నాడు కాబట్టి దీనిపై పూర్తి బాధ్యత తాసిల్దారి ది అంటున్నాడు కాబట్టి వెంటనే స్పందించి తాసిల్దారి జెసిబి ట్రాక్టర్ పైన తగు చర్యలు తీసుకోవాలని వీటికి సంబంధించిన వారిపై అధికార పరమైన చర్యలు తీసుకోవాలని బిజెపి జిల్లా నాయకులు ప్రతాప్ రెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రాజిరెడ్డి జిల్లా సీనియర్ నాయకులు దోమడుగు రమేష్ సీతా వెంకటేష్ రాజు వీరేష్ అశోక్ తదితరులు పాల్గొని రెవెన్యూ అధికారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది రెవెన్యూ అధికారులు పట్టించుకోని పక్షంలో జిల్లా కలెక్టర్ ను సంప్రదించచస్తామని వారు తెలపడం జరిగింది.

# గణతంత్ర దినోత్సవ వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి:జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి




సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ : గణతంత్ర దినోత్సవ వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అధికారులను ఆదేశించారు.శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణపై జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గణతంత్ర దినోత్సవ వేడుకలను పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించుటకు ఆయా ఏర్పాట్లను సంబంధిత అధికారులు బాధ్యతగా చేయాలన్నారు. గ్రౌండ్ ను, డయాస్ ను సిద్ధం చేయాలని, వేడుకల సందర్భంగా ప్రజా ప్రతినిధులకు, జిల్లా అధికారులకు, స్వాతంత్ర్య సమరయోధులకు, ప్రజలకు సీటింగ్ అరెంజ్ మెంట్లు చేయాలని రెవెన్యూ డివిజనల్ అధికారికి ఆదేశించారు. పోలీస్ పరేడ్ గ్రౌండ్ పారిశుద్ధ్య నిర్వహణ, వేడుకలకు వచ్చే ప్రజలకు, విద్యార్థులకు త్రాగు నీరు ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్ కు ఆదేశించారు. మెడికల్ క్యాంపును ఏర్పాటు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారికి సూచించారు. విద్యుత్ అంతరాయం లేకుండా చూసుకోవాలని, జనరేటర్ ను అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులకు సూచించారు. విద్యార్థులతో సాంస్కృతిక ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని డి ఈ ఓ కు సూచించారు.అందరి సమన్వయంతో గణతంత్ర వేడుకలను విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు.ఈ సమావేశంలో డిఆర్ఓ నగేష్, జిల్లా అధికారులు, ఆర్డిఓ, తహసిల్దార్, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా అభివృద్ధిలో భాగస్వాములు కావాలి





## జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

(సంగారెడ్డి,వాస్తవ తెలంగాణ న్యూస్):కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద జిల్లాలోని పరిశ్రమల యాజమాన్యాలు సి ఎస్ ఆర్ నిధులు అందజేసి జిల్లా అభివృద్ధిలో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి పరిశ్రమల ప్రతినిధులను కోరారు.శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని వివిధ పరిశ్రమల ప్రతినిధులు సి ఎస్ ఆర్ నిధుల జిల్లా పర్యవేక్షణ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని పరిశ్రమల యాజమాన్యాలు కంపెనీ ఆక్ట్ మేరకు సామాజిక బాధ్యతగా జిల్లా అభివృద్ధికి సిఎస్ఆర్ నిధులను అందించి సహకరించాలన్నారు. సి ఎస్ ఆర్ నిధుల వినియోగంలో స్థానికంగా కంపెనీ ఉన్న ప్రాంతానికి, జిల్లాకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఆయా కంపెనీలకు గత ఐదు సంవత్సరాలలో వచ్చిన ప్రాఫిట్ సి ఎస్ ఆర్ కింద జిల్లాలో వెచ్చించిన నిధులకు సంబంధించి వివరాలు అందించాలని తెలిపారు.పరిశ్రమలు తమ నెట్ ప్రాఫిట్ లో రెండు శాతం సి ఎస్ ఆర్ కింద నిధులు ఇవ్వాల్సి ఉంటుందని, కంపెనీ వారీగా ఇప్పటివరకు ఎంత ఇచ్చారు ఇంకా ఎంత ఇవ్వాల్సి ఉందన్నది ప్రతి సంవత్సరం వారి వివరాల నివేదికను సిఎస్ఆర్ నోడల్ అధికారులు అందించాలని ఆమె సూచించారు. పరిశ్రమలు ఉన్న ప్రాంతంలో ప్రజల అవసరాలను గుర్తించి ఆ మేరకు సౌకర్యాలను కల్పించేందుకు సహకరించాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ నగేష్, పరిశ్రమల శాఖ జిఎం ప్రశాంత్, కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ రవీందర్ రెడ్డి, ఆర్డిఓ, జిల్లాలోని వివిధ పరిశ్రమల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్ పట్టణ మాజీ సర్పంచ్ రామన్నగారి రాజేశ్వర్ గౌడ్ (చిలుక రాజు) జయంతి



మేడ్చల్ మున్సిపల్ కౌన్సిలర్ రామన్నగారి మణికంఠ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మేడ్చల్ పట్టణంలోని కింది బస్తీలో గల చిలుక రాజు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన మేడ్చల్ మున్సిపల్ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ,ఈ సందర్భంగా కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ మాట్లాడుతూ మాజీ సర్పంచ్ స్వర్గీయ చిలుక రాజు పట్టణంలోని పేద బడుగు బలహీన వర్గాల కోసం అను నిత్యం పరితపించేవారని గుర్తుచేశారు. కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపల్ కౌన్సిలర్స్ బత్తుల శివకుమార్ యాదవ్,ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి,కౌడే మహేష్ కురుమ,మేడ్చల్ మున్సిపాలిటీ నాయకులు కౌడే నాగేందర్ కురుమ,పెంజర్ల భాస్కర్ యాదవ్,మొలంగిరి విజయ్ కుమార్ చారి,కౌడే శ్రీశైలం కురుమ,ఆరీఫ్,యాదగిరి,అఖిల్,బబ్లూ,సాయి,ధను,చింటు,సాయి మేడ్చల్ పట్టణ పుర ప్రముఖులు నాయకులు,కార్యకర్తలు,మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# వేమిరెడ్డి, మేకపాటి లకు స్వాగతం పలుకుతున్న ఉదయగిరి నాయకులు

**ఉదయగిరిలో నాయకుల గెలుపే మా లక్ష్యం: ఉదయగిరి వైసీపీ నాయకులు :**
**వేమిరెడ్డిని మేకపాటిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గాజుల తాజుద్దీన్**

ఉదయగిరి జనవరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి : నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఉదయగిరి నియోజకవర్గం శాసనసభ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి లకు ఉదయగిరిలోని వైసిపి నాయకులు,కార్యకర్తలు పూలతో ఘన స్వాగతం పలికారు.శుక్రవారం ఇరువురికి రాష్ట్ర అధిష్టానం నుంచి సీట్లు ఖరారు కావడంతో ఆనందోత్సవాల మధ్య ఇరువురి నాయకులకు అపూర్వ స్వాగతం లభించింది.ఈ సందర్భంగా మేకపాటి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంత విద్యార్థులను ఆదుకోవడానికి అనేక కళాశాలలో ఏర్పాటు చేశామన్నారు. వృత్తి విద్యలో భాగంగా దివంగత మాజీ మంత్రి మేకపాటి గౌతం రెడ్డి పేరు మీద గల వ్యవసాయ కళాశాలను ప్రభుత్వానికి అప్పజెప్పినామన్నారు.నవోదయ, మేకపాటిడిగ్రీ కాలేజ్ లను ఏర్పాటు చేసి నిరంతరం పేద విద్యార్థుల అభ్యున్నతి కోసం శ్రమిస్తున్న అన్న రాజమోహన్ రెడ్డి పిలుపుతో రాజకీయంలోకి ప్రవేశించానన్నారు. నాపై ఉన్న నమ్మకంతో ఇంతలా ఆదరిస్తున్న ఉదయగిరి నియోజకవర్గ వైసీపీ నాయకులకు, కార్యకర్తలకు రుణపడి ఉంటా అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఉదయగిరి నియోజకవర్గ శాసనసభ అభ్యర్థిగా తన పేరును ఖరారు చేసినందుకు అలాగే నెల్లూరు పార్లమెంట్ సభ్యుడుగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పేరును



ఖరారు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఆయనమాపై పెట్టుకున్న నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా రానున్న ఎన్నికలలో భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. మేకపాటి సోదరులాగే వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల మన్న నలను పొందుతున్నారన్నారు. ఆయన స్థాపించిన విపిఆర్ ఫౌండేషన్ ద్వారా నిరుపేదల జీవితాలలో వెలుగు నింపారన్నారు. తదనంతరం ఉదయగిరి మాజీ ఎంపీపీ చేజర్ల సుబ్బారెడ్డి స్వయంగా ఏర్పాటు చేసిన విందుకు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి దుగ్గిరెడ్డి గురువారెడ్డి, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు షేక్ గాజుల తాజుద్దీన్, రూరల్ కన్వీనర్ సీఎం ఓబుల్ రెడ్డి, గండిపాలెం మాజీ ఎంపీటీసీ పాముల రమణయ్య, వైసీపీ ప్రధాన కార్యదర్శి షెఫ్రుద్దీన్, సీతారాంపురం మాజీ సర్పంచ్ అల్లూరు రాజు, శకనాలపల్లి పంచాయతీ సర్పంచ్ కల్లూరి వెంకటేశ్వర్ రెడ్డి, పుల్లాయపల్లి సర్పంచ్ కృష్ణారెడ్డి, నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా పార్టీ అధ్యక్షులువేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి

**విభేదాలు వీడి అందరూ కలిసికట్టుగా పనిచేయండి : వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి**

ఉదయగిరి జనవరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి: వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అంతర్గత విభేదాలు వీడి వైసిపి పార్టీ గెలుపు కొరకు కృషి చేయాలని నెల్లూరు జిల్లా పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సూచించారు. శుక్రవారం ఉదయగిరి మాజీ ఎంపీపీ చేజర్ల సుబ్బారెడ్డి నివాసంలో ఏర్పాటుచేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాత్రనకా,పగలనకా రాష్ట్రాభివృద్ధి కొరకు పాటుపడుతున్న నాయకుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. నిరంతరం ప్రజాక్షేమం కొరకుఅనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టిదేశ చరిత్రలో మొదటి స్థానంలో నిలిచాడు అన్నారు.అలాంటి నాయకుడి ని రెండోసారి ముఖ్యమంత్రిని చేసుకునే బాధ్యత మనందరిపై ఉందన్నారు.కార్యకర్తలలో ఏమైనా విభేదాలు ఉంటే అవన్నీ వీడి రెండవసారి వైయస్ జగన్ మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకునే బాధ్యత మనందరిపై ఉందన్నారు.రానున్న ఎన్నికలలో నెల్లూరు పార్లమెంట్ సభ్యుడుగా తనను , ఉదయగిరి అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థిగా మేకపాటి రాజగోపాల్ రెడ్డి లను అత్యధిక భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన



వెంట నియోజకవర్గ ఎన్నికల పరిశీలకుడు మెట్టుకురు ధనంజయ రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జి మేకపాటి రాజగోపాల్ రెడ్డి, ఉదయగిరి మాజీ ఎంపీపీ చేజర్ల సుబ్బారెడ్డి, జెడ్పిటిసి మోడీ రామాంజనేయులు, మాజీ జెడ్పిటిసి దుగ్గిరెడ్డి గురువారెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ అలీ అహ్మద్, గండిపాలెం మాజీ ఎంపీటీసీ పాముల రమణయ్య, సీతారాంపురం మాజీ సర్పంచ్ పిసి అల్లురురాజు,మండల కన్వీనర్లుషేక్ గాజుల తాజుద్దీన్,సీఎం ఓబుల్ రెడ్డి, అన్ని మండలాల నుంచి అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎంపీ ఆదాలకు మద్దత్తు పలికిన ఎమ్మెల్యే కోటంరెడ్డి అనుచరులు.

**ఎంపీ ఆదాలను కలిసిన టిడిపి యువత..**
**త్వరలో వైఎస్ఆర్సీపీలో చేరనున్న 24 వ డివిజన్ దళిత యువకులు.**

నెల్లూరు(వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్) : నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీకి వరుస షాక్ మీద షాక్ లు తగులుతూనే ఉన్నాయి. అభివృద్ధి ప్రదాత ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి నాయకత్వానికి జై కొట్టేందుకు అన్ని వర్గాల ప్రజలు క్యూ కడుతున్నారు. మొన్న 32, నిన్న 33 నేడు 24 డివిజన్లో భారీ సంఖ్యలో ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి సమక్షంలో వైఎస్ఆర్సిపి పార్టీ కండువ కప్పుకుంటున్నారు. నిన్న మొన్నటి వరకు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డికి 24వ డివిజన్ లో అనుచరులుగా ఉన్న పలువురు దళిత యువకులు శుక్రవారం సాయంత్రం నెల్లూరు పార్లమెంట్ సభ్యులు రూరల్ ఇన్చార్జి ఆదాల ప్రభాకర్ రెడ్డిని ఆయన కార్యాలయంలో కలిశారు. రానున్న ఎన్నికల్లో రూరల్ నియోజకవర్గం నుండి వైఎస్ఆర్సిపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డికి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. నేడు ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి కలిసి తమ మద్దతు ప్రకటిస్తున్నామని, త్వరలో 150 దళిత కుటుంబాలతో భారీగా ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి సమక్షంలో వైఎస్ఆర్సిపి పార్టీలో చేరడం జరుగుతుందని యువ నాయకులు వడ్లపూడి సుమన్ తెలిపారు. అనంతరం నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డిని కలిసి తాము ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డికి మద్దతు ప్రకటిస్తున్నామని త్వరలోనే భారీ స్థాయిలో వైసీపీ పార్టీలో చేరుతామని తెలియజేశారు. స్వచ్ఛందంగా మద్దత్తు ప్రకటించేందుకు ముందుకు వచ్చిన దళిత యువకులను ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి, విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డిలు అభినందించారు. తమ ప్రాంతంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణంకు నిధులు మంజూరు చేయాలని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. వారి విజ్ఞప్తిని పరిగణలోకి



తీసుకున్న ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి వెంటనే ఆ ప్రాంతంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణంకు నిధులు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. తాము అడిగిన వెంటనే ఏ మాత్రం ఆలోచించకుండా ప్రజా శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని కమ్యూనిటీ హాల్ నిర్మాణంకు నిధులు మంజూరు చేసిన ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డికి 24 డివిజన్ దళితులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డిని కలిసిన వారిలో వడ్లపూడి పెంచలయ్య, వడ్లపూడి వెంకటరమణయ్య, కొంగి వెంగయ్య, దువ్వూరు శ్రీనివాసులు, తాళ్లూరు శీనయ్య, వడ్లపూడి వెంకయ్య, కసుమూరు మనోహర్, కసుమూరు కృష్ణ, చింతగుంట శ్రీను, చింతకుంట రమణయ్య, చింతగుంట నరసయ్య, పట్టపు కిరణ్, కసువ-యూరు కమలాకర్, వడ్లపూడి చిన్నబ్బాయి, పలిగెల వెంకటస్వామి, పుల్లయ్య, మురళి తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ ఒరిస్సా శ్రీనివాసులురెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు స్వర్ణ వెంకయ్య, పాలకుర్తి రవికుమార్, ఉడతా మురళి యాదవ్, వేమిరెడ్డి మల్లికార్జున రెడ్డి, బెల్లంకొండ వెంకయ్య తదితరులు ఉన్నారు.

# కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ పార్టీనియోజకవర్గ ఇంచార్జ్ దుద్దుకూరి

**దుద్దుకూరి ఆధ్వర్యంలో ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు**

ఉదయగిరి జనవరి 12 వాస్తవ తెలంగాణ ప్రతినిధి : ఉదయగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి దుద్దుకూరి రమేష్ నాయుడు ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయగిరిలో ప్రియాంక గాంధీ 52వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. భారీ కేక్ కట్ చేసిసంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా దుద్దుకూరి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాల కోసమే స్థాపించబడిందని ఆ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఎప్పుడు ఎక్కడ ఎవరికి ఎలాంటి అవసరం వచ్చినా వె ఋ వెంటనే స్పందిస్తూన్న ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అన్నారు. పేదలకు కావలసిన ప్రతి ఒక్కటి సమకూరుస్తూ అన్ని వర్గాల వారికి సంక్షేమ ఫలాలు అందిస్తూన్న ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. అలాంటి గొప్ప పార్టీని ఎవరూ



మరవకూడదని బడుగు బలహీన వర్గాల వారు స్వచ్ఛందంగా, స్వతంత్రంగా బ్రతికింది ఒక కాంగ్రెస్ పార్టీలోనే నని వివరించారు. ఆ విషయాలన్నీ మర్చిపోకుండా నియోజకవర్గం లోని ప్రతి ఒక్క ఓటరు కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం వచ్చేలా ఓట్లు వేసి గెలిపించాలన్నారు. కేంద్రంలో కూడా కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంద న్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట సీతారాంపురం మండల కన్వీనర్ కానాల హజరత్, ఉదయగిరి మాజీ ఎంపీపీ సత్తెనపల్లి బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న ప్రభుత్వంలో రూ.25 కోట్లతో నెల్లూరు ఆటోనగర్ అభివృద్ధి

**ఎంపీ ఆదాల**
**ఆటోనగర్ అభివృద్ధికి సంపూర్ణ సహకారం**
**హర్షం వ్యక్తం చేసిన ఆటోనగర్ వాసులు**
**ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డికీ ఘన స్వాగతం, ఘన సత్కారం**

నెల్లూరు(వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్బీముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి నెల్లూరు ఆటోనగర్ అభివృద్ధికి దాదాపు 25 కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి చేయడం జరిగిందని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు, రూరల్ ఇన్చార్జి ఆదాల ప్రభాకర్ రెడ్డి తెలిపారు. 29వ డివిజన్ ప్రతినిధులు, స్థానికులు విజ్ఞప్తి మేరకు దీర్ఘకాలిక పెండింగ్ పనుల నిర్మాణాలకు ఎంపీ ఆదాల శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా సుదీర్ఘకాలంగా పరిష్కారానికి నోచుకోని అప్రోచ్ రోడ్డు నిర్మాణ పనులకు ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి శుక్రవారం శంకుస్థాపన చేయడం జరిగింది. ఆటోనగర్లో 42 లక్షల రూపాయలతో రోడ్లు, పారిశుధ్య పనుల నిర్మాణాలకు ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి శ్రీకారం చుట్టారు. అభివృద్ధి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసేందుకు 29వ డివిజన్లోని ఆటోనగర్ కు విచ్చేసిన ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డికి ఆటోనగర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. అనంతరం అసోసియేషన్ నాయకులు, సభ్యులు ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డిని ఘనంగా సత్కరించారు. తమ విజ్ఞప్తికి స్పందించి ఎన్నో సంవత్సరాలుగా పరిష్కారానికి నోచుకోని అప్రోచ్ రోడ్డు నిర్మాణానికి, ఈ ప్రాంతలో పారిశుధ్య పనులకు మంజూరు చేసి ఈ ప్రాంతం అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్న ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నామని అసోసియేషన్ నాయకులు పేర్కొన్నారు. అదేవిధంగా రానున్న ఎన్నికల్లో రూరల్ నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్న ఎంపీ ఆదాలను భారీ మెజారిటీతో గెలిపిస్తామని ఆటో నగర్ ప్రజలు వారి సంపూర్ణ మద్దత్తు ప్రకటించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలను ఉద్దేశించి ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఆటోనగర్ అభివృద్ధికి తాను సంపూర్ణ సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా ఇక్కడ ఎటువంటి సమస్య ఉన్న ఈ ప్రాంత వైఎస్ఆర్సిపి ప్రతినిధుల ద్వారా తన దృష్టికి తీసుకురావాలని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి సూచించారు. ఇప్పటివరకు తాను ఇన్చార్జిగా బాధ్యతలు తీసుకున్నప్పటి నుండి 150 కోట్ల రూ-పాయల పైబడి నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు శరవేగంగా పూర్తిచేసుకోవడం జరిగిందని, అభివృద్ధి విషయంలో ఎటువంటి రాజీ లేకుండా పనిచేయడం జరుగుతుందని ఎంపీ ఆదాల పేర్కొన్నారు. గతంలో తాను అల్లూరు, సర్వేపల్లి నియోజకవర్గాల శా-సనసభ్యులుగా పనిచేసినప్పుడు ఆయా ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి కృషి చేయడం జరిగిందని ఎంపీ ఆదాల తెలిపారు. సర్వేపల్లి నియోజకవర్గంలో కృష్ణపట్నం పోర్టు ఏర్పాటు అనేక ఆయిల్ ఫ్యాక్టరీలు, విద్యుత్తు ప్రాజెక్టులు తీసుకురావడం జరిగిందని తద్వారానే నేడు నెల్లూరు జిల్లా అభివృద్ధి పథంలో ముందుకు పయనిస్తుందని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి తెలియజేశారు. తాను ఎక్కడ ప్రజా ప్రతినిధిగా ఉంటే అక్కడ అభివృద్ధిని మాత్రమే ఆకాంక్షిస్తానని ఎటువంటి వివాదాలు, గొడవలు, అక్రమాలు, దౌర్జన్యాలు, అవినీతి కార్యక్రమాలకు దూరంగా ఉంటానని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి స్పష్టం చేశారు కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఆటోనగర్ అసోసియేషన్ చైర్మన్ సిహెచ్ సూరిబాబు తోపాటు 29వ డివిజన్ కార్పొరేటర్ డాక్టర్ షేక్ సత్తార్, క్లస్టర్ అధ్యక్షులు టీవీఎస్ కమల్, కొండ సాయి రెడ్డి, నెల్లూరు



నగర మేయర్ పోట్లూరు స్రవంతి జయవర్ధన్, మాజీ డిసిసిబి అధ్యక్షులు ఆనం విజయ కుమార్ రెడ్డి, నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, ఏఎంసీ చైర్మన్ పేర్నాటి కోటేశ్వరరెడ్డి, దక్షిమధ్య రైల్వే బోర్డు సభ్యులు స్వర్ణ వెంకయ్య, నెల్లూరు ఆటోనగర్ సొసైటీ ప్రెసిడెంట్ ధనుంజయ, క్రాఫ్ట్ టైగర్ వరి కోత మిషన్ స్పేర్స్ మ్యానుఫ్యాక్చర్ సందాని భాయ్, నెల్లూరు డిస్ట్రిక్ట్ ఆటోమొబైల్ డీలర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శేఖర్ నాయుడు, అసోసియేషన్ గౌరవ సలహాదారులు పి శంకర్, రామ్మూర్తి, నెల్లూరు ప్లాస్టిక్ ఇండస్ట్రీ అసోసియేషన్ ప్రెసిడెంట్ రియాజ్ భాయ్, సర్దార్, ఆటోనగర్ గౌరవ సలహాదారులు ఆనంద్ మేస్త్రి, ఖుద్దూస్ బాబు, కరీం భాయ్, మునుస్వామి, పురుషోత్తం, అమర్నాథ్, ఆటోనగర్ సొసైటీ సభ్యులు, అడ్వైజరీ బాడీ సభ్యులు, మెయిన్ అసోసియేషన్ సభ్యులతోపాటు జిల్లా వైస్సార్సీపీ ప్రధాన కార్యదర్శి వేలూరు శివ సునీల్ రెడ్డి, జిల్లా యూత్ అధ్యక్షులు మంగళపూడి శ్రీకాంత్ రెడ్డి, మహిళా విభాగం అధ్యక్షురాలు మోయిల్ల గౌరి, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి సిహెచ్ హరిబాబు యాదవ్, రాష్ట్ర యూత్ వింగ్ అధికార ప్రతినిధి జీవి ప్రసాద్, నెల్లూరు రూరల్ నియోజకవర్గం వైఎస్ఆర్సిపి అధికార ప్రతినిధి లంక రామ శివారెడ్డి, కార్పొరేటర్లు ఒరిస్సా శ్రీనివాసులురెడ్డి, బొబ్బల శ్రీనివాస్ యాదవ్, మూలే విజయ భాస్కర్ రెడ్డి, తాళ్లూరు అవినాష్, నూనె మల్లికార్జున యాదవ్, సయ్యద్ మొబినా, మండల జెసిఎస్ కన్వీనర్ మోయల్ల సురేష్ రెడ్డి, జడ్పిటిసి సభ్యులు మల్లు సుధాకర్ రెడ్డి, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు పాలకుర్తి రవికుమార్, ఈ కార్యక్రమంలో 29వ డివిజన్ కార్పొరేటర్ డాక్టర్ ఎస్ కె సత్తార్, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు ఏసు నాయుడు, చెన్నారెడ్డి నవీన్ కుమార్ రెడ్డి, ఐరెడ్డి సుబ్బారెడ్డి, బోయల్లా ఆదిరెడ్డి, బెజవాడ మేఘనాథ్ సింగ్, అలగర ప్రభాకర్, తురక సూరిబాబు, యాకసిరి శరత్ చంద్ర, పచ్చ రవి, వేలూరు శ్రీధర్ రెడ్డి, లేబూరు పరమేశ్వరరెడ్డి, క్లస్టర్ -1 అధ్యక్షులు ముడియాల రామిరెడ్డి, నెల్లూరు పవన్ కుమార్ రెడ్డి, కొండేటి శివారెడ్డి, కువ్వాకొల్లు బాబ్జి యాదవ్, స్వర్ణ జీవన్ ప్రసాద్, షేక్ మహమ్మద్ వలి, వేలూరు శంకర్ రెడ్డి, పాములు మస్తాన్ రెడ్డి, వేమిరెడ్డి మల్లికార్జున రెడ్డి, హంహీద్ అలీ, అక్కి చంద్రారెడ్డి, మురళీరెడ్డి, వినోద్ రెడ్డి, ఇక్బాల్, ఇస్మాయిల్ ఖాదరి,జిమ్ వంశీ, బెల్లంకొండ వెంకయ్య, అశోక్ దాస్, వై వి రెడ్డి, మద్దాలి శ్రీధర్, కొండేటి నరసింహారావు, షేక్ అలీల్, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, వార్డు సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు 29వ డివిజన్ వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# సమావేశంలో మాట్లాడుతున్న సిఐటీయు నాయకులు

**32రోజులుగా అంగనవాడిలా సమ్మె.**
**సమస్యలు పరిష్కరించేంతవరకు సమ్మె కొనసాగుతుంది**

ఉదయగిరి జనవరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి:32 రోజులుగా అంగన్వాడీలు నిరవధిక సమ్మె చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీ= ఒత్తినట్టు వ్యవహరించడం తగదని సిఐటియు నాయకులు హెచ్చరించారు. శుక్రవారం ఆయన సిడిపిఓ కార్యాలయం ఎదుట నిరవధిక సమ్మె చేస్తున్న అంగన్వాడీలకు మద్దతు పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చాలని అంగన్వాడీలు కోరుతుంటే రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్రలో ఉందన్నారు. అంగన్వాడీల ఆగ్రహానికి గురికాకుండా మంచి నిర్ణయం తీసుకోవాలన్నారు. గతంలో ఇదే తరహాలో అంగన్వాడీలు దీక్షలు చేపడితే వారిని తొలగించిన పిమ్మట కోర్టు మొటికాయలు వేసిన సంగతి రాష్ట్ర ప్రభుత్వం గుర్తుంచుకోవాలన్నారు. అంగన్వాడీ చేస్తున్న సమ్మెకు తాము పూర్తిగా మద్దతు తెలుపుతున్నామని తెలిపారు. ఇంటికి నోటీసులు అంటించిన బెదరమని అన్నారు ఈ




కార్యక్రమంలో .సిఐటియు మండల నాయకులుకాకు వెంకటయ్య,కోడె రమణయ్య యూనియన్ పర్వీన్ భాష నాయకురాలు ప్రమీల, ఉదయగిరి, అంగన్వాడి కార్యకర్తలు,ఆయాలు పాల్గొన్నారు.

# ఆడుదాం ఆంధ్ర ఉదయగిరి మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ విజేతలను అభినందించిన మండలాధికారులు

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :మండల కేంద్రమైన ఆడుదాం ఆంధ్ర ఉదయగిరి మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్స్ నందు ఉదయగిరి బిట్ 1 మరియు ఉదయగిరి బిట్ 3 రెడ్ రోజ్ క్రీడాకారుల మధ్య క్రీడాకారుల ఎంపిక విషయంలో ఉదయం నుంచి నెలకొని ఉన్న సమస్యలను ఉదయగిరి మండల తాసిల్దార్ సాన శ్రీనివాసులు మరియు ఉదయగిరి మండల అభివృద్ధి అధికారిని ఈశ్వరమ్మ ,ఉదయగిరి మండల విద్యాశాఖ అధికారి 2 తోట శ్రీనివాసులు సమస్యలు పరిష్కరించి మధ్యాహ్నం రెండున్నర నుండి మ్యాచ్ను ప్రారంభించడం జరిగినది. మొదటినుండి ఉత్కంఠ భరితంగా జరిగిన మ్యాచ్ నందు ఉదయగిరి బిట్ 3 రెడ్ రోజ్ టీం క్రీడాకారులు విజేతలుగా నిలిచారు.. విజేతలను మండలాధికారులు మరియు టోర్నమెంట్లు మొదలైనప్పుడు నుండి నేటి వరకు తమ సహాయ సహకారాలు అందించిన ఆడుదాం ఆంధ్ర ఉదయగిరి మండల కోఆర్డినేటర్ మరియు ప్రభుత్వ ఉన్నత



పాఠశాల ఉదయగిరి ఫిజికల్ డైరెక్టర్ జీడి సురేష్ బాబు గారిని సచివాలయ సిబ్బంది తదితరులు అభినందించారు.

# ఘనంగా స్వామి వివేకానంద జన్మదిన వేడులు

కొడకండ్ల(వాస్తవ తెలంగాణ ) భారతీయ జనతా పార్టీ కొడకండ్ల మండల శాఖ అధ్యక్షులు పులిగిల్ల ఉపేందర్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు అనంతరం పండ్లు పంపిణి చేయడం జరిగింది ఈ కార్యక్రమం నికి హాజరైన అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ సెన్సార్ బోర్డు మెంబెర్ కోటేశ్వర్ మాట్లాతు అంతర్జాతీయ వేదికపై భారతీయ అధ్యాత్మికతను చాటిన మహనీయుడు స్వామి వివేకానంద అని అన్నారు.సనాతనధర్మ ఔనాత్యాని ప్రపంచనికి తెలియజేసిన మహాఅవధూత శ్రీ రామకృష్ణమఠ స్థాపకుడు యువతకు మార్గానిరదేశాకుడు తత్వవేత్త శ్రీ స్వామి వివేకానంద జయంతి సందర్భంగా జాతీయ యువజన దినోత్సవం నిర్వహించడం జరుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా కార్యదర్శి సోమన్న ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ముంజల శ్రీనివాస్ మండల ఓబీసీ మోర్చా అధ్యక్షులు మహేష్ గణేష్ భాస్కర్ యువకులు తదితరులు పాలుగోన్నారు



# అనసూయమ్మ కి నివాళులర్పించిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు

దేవరుప్పుల (వాస్తవ తెలంగాణ ) దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన సీనియర్ పాత్రికేయులు నమస్తే తెలంగాణ పత్రిక విలేకరు ఈటూరి విజయ్ కుమార్ వారి తల్లి ఈటూరి అనసూయమ్మ (80) అనారోగ్యంతో శుక్రవారం ఉదయం మృతి చెందింది. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు అనసూయమ్మ భౌతిక దేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన బి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్,మాజీ అధ్యక్షుడు బస్వ మల్లేశం,ప్రధాన కార్యదర్శి చింత రవి,అధికార ప్రతినిధి సుడిగేల హనుమంతు,మాజీ ఎంపీపీ కొల్లూరి సోమయ్య, పిఎసిఎస్ వైస్ చైర్మన్ నక్క రమేష్, పిఎసిఎస్ డైరెక్టర్ కొత్త జలంధర్ రెడ్డి,నిర్మల సర్పంచ్ మలిపెద్ది శ్రీనివాస్ రెడ్డి, ఉప సర్పంచ్ తోటకురి దశరథ జిల్లా గ్రంథాల డైరెక్టర్ కారుపోతుల భిక్ష పతి,ఏల సుందర్,బొందుగుల సోమయ్య,ఆకవరం



పెద్దారెడ్డి, ఏఎంసి డైరెక్టర్ కుతాటినర్సింహులు, అలకుంట్లవెంకన్న, పోతిరెడ్డి లీనా రెడ్డి, మేకలయాదగిరి, కడవెండి గ్రామ పార్టీ అధ్యక్షుడు తాటిపెల్లి మహేష్, కత్తుల సుధాకర్,జరుపులబాలు నాయక్,జక్కుల గంగరాజు, కుమార్ ఉప్పుల సామ్రాట్,తదితరులు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా వివేకానంద జయంతి వేడుకలు

కొడకండ్ల (వాస్తవ తెలంగాణ): జనగామ జిల్లా కొడకండ్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వివేకానంద జయంతి జాతీయ యువజన దినోత్సవం మరియు సంక్రాంతి రంగవ పశుల్లుల కార్యక్రమం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కళాశాలలో స్వామి వివేకానందుడి పటానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి ఉత్సవాలను నిర్వహించడం జరిగింది. వివేకానందుడు భారతదేశ సంస్కృతి సంప్రదాయాలను ప్రపంచమంతటా వ్యాప్తి చేసి మన దేశ ఔన్నత్యాన్ని నలు దిశల విస్తరించడం జరిగింది. అనంతరం కళాశాలలో సంక్రాంతి ముగ్గుల పోటీ నిర్వహించడం జరిగింది విద్యార్థినిలు పాల్గొని ముగ్గులు వేసి కళాశాలను చక్కగా అలంకరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ బి జాంబ. ఇంచార్జ్ ప్రిన్సిపల్ మాలి అశోక్ అధ్యాపకులు కిషన్ రావు రవికుమార్ సూర్య ప్రకాష్ రావు యాదయ్య



రాజు మమత ఐలయ్య విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యుత్ సరఫరా నిలిపివేత

మేడిపల్లి (వాస్తవ తెలంగాణ ):నేడు పి%డ% టి కాలనీ సబ్ స్టేషన్ పరిధిలో పలు కాలనీలలో చెట్ల కొమ్మలు కట్ చేయడం కోసం ఉదయం 10 గంటల నుండి 1 వరకు కమలానగర్, సాయి నగర్ కాలనీ, సుమా రెసిడెన్సి ప్రాంతాలలో మరియు 2గంటల నుండి 5 గంటల వరకు చెంగిచెర్ల గణేష్ నగర్, మాత అరవింద కాలనీ ,సుశీల టౌన్షిప్, ఆదర్శనగర్ మరియు ఆర్టీసీ కాలనీ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడును గమనించగలరు



# ఉదయగిరిలో 32 మందికి షోకాస్ నోటీసులు



ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :ఉదయగిరి ప్రాజెక్టు పరిధిలోని ఉదయగిరి వరికుంటపాడు దుత్తలూరు సీతారాంపురం మండలాల అంగన్వాడి కేంద్రాలలో విధులు నిర్వహించే కార్యకర్తలు ఆయాలు 32 2మందికి షోకాస్ నోటీసులు జారీ చేసినట్లు సిడిపిఓ పచ్చవ లావణ్య తెలిపారు రాష్ట్ర ప్రభుత-్వము ఎస్మా చట్టం ప్రయోగించిన నేపథ్యంలో అంగన్వాడీలు ఆందోళనలు విరమించి విధుల్లో చేరాలని శోకస్ నోటీసులు జారీ చేశారు

# ప్రధానోపాధ్యాయునికి ఘనమైన వీడుకోలు సన్మానం

పాలకుర్తి, జనవరి 12(వాస్తవ తెలంగాణ ):మండలంలోని చెన్నూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత ఎనిమిది సంవత్సరాలు ప్రధానోపాధ్యాయునిగా సేవలు అందించిన పోతుగంటి నరసయ్య వావిలాల ఉన్నత పాఠశాలకు బదిలీపై వెళ్లడం జరిగింది. పాఠశాల ప్రస్తుత ప్రధానోపాధ్యాయులు శ్రీమతి మరియ జత్రుత అధ్యక్షతన జరిగిన వీడుకోలు సమావేశంలో విద్యార్థులు, గురువుపై ఉన్న ప్రేమ అభిమానాలను చూపిస్తూ ఉపాధ్యాయ బృందం, గ్రామ పెద్దలు, యువకులు, ఘనంగా గజమాలతో సత్కరించారు. సార్ చేసిన సేవలను కొనియాడారు. చెన్నూరు ఉన్నత పాఠశాలను రాష్ట్ర స్థాయిలో 'ద బెస్ట్ పెర్ఫార్మెన్స్ స్కూల్ "గా అవార్డు పొంది రాష్ట్రస్థాయిలో గుర్తింపు తెచ్చినందుకు సార్ సేవలను గ్రామస్తులు కొనియాడారు. పాఠశాలను ఎంతో సుందరంగా తీర్చిదిద్ది స్వచ్ఛ అవార్డు వచ్చే విధంగా కృషి చేయడం జరిగింది. పాఠశాలను అన్ని రంగాలలో విద్యార్థులను తీర్చిదిద్దినందుకు జిల్లా స్థాయిలోనే ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నది. పాఠశాల విద్యార్థిచే దేశాలు రాజధానులను అతి తక్కువ సమయంలో అనర్గళంగా చెప్పినందుకు "గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ 'లో పేరు నమోదు చేసుకోవడం జరిగింది. "ఇండియా బుక్ ఆఫ్ రికార్డు'లో కూడా చెన్నూరు పాఠశాల పేరును నమోదు చేయడం జరిగింది. సన్మాన గ్రహీత మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి చేపట్టినందుకు ఎంతో గర్వంగా ఉందని అన్నారు. ఎంతో మంది విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిగమించినందుకు చాలా ఆనందంగా ఉందన్నారు. ఉద్యోగంలో చేరినప్పుడు చెన్నూరు పాఠశాలలో పనిచేసిన అనుభవంతో పాటు ప్రధాన ఉపాధ్యాయునిగా మరల ఇదే పాఠశాలకు రావడం గొప్ప అనుభూతిగా ఉంది. ముఖ్యఅతిథి మహాత్మా హెల్పింగ్ హ్యాండ్ వ్యవస్థాపక అధ్యక్షుడు గంట రవీందర్ సహకారంతో గ్రామ దాతల



సహకారంతో పాఠశాలకు అనేక అభివృద్ధి కార్యక్రమాలు అందించడం జరిగింది. గ్రామస్తులు, యువకులు, ఉపాధ్యాయ బృందం సహకారంతో పాఠశాలను అభివృద్ధి చేయడం జరిగింది.మళ్లీ ఈ పాఠశాలను ఇదే అభివృద్ధి స్థాయిలో కొనసాగించే విధంగా గ్రామస్తులు, యువకులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పార్వతి రాజేశ్వరరావు, ఎంపిటిసి కళింగరావు, ఎస్ఎంసి చైర్మన్ అబ్బాస్, వేణు, వెంకటయ్య, అంజయ్య ,నాజర్, బేతి సోమన్న, ముంజల రవి, ఏనుగ యా కన్న , నరసింహులు,జోడు యాకన్న , తదితర గ్రామ పెద్దలు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియా జతృత పాఠశాల ఉపాధ్యాయ బృందం సోమయ్య ,శ్రీనివాస్ గుప్తా, శోభ, కవిత, లావణ్య, శ్రీనివాస్ ,రమేష్,ఎస్ఎంసి సభ్యులు వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు గ్రామస్తులు యువకులు విద్యార్థిని విద్యార్థులు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు

# సోర్స్ సెగ్రిగేషన్ పై సమీక్ష సమావేశం

మేడిపల్లి (వాస్తవ తెలంగాణ): పీర్జాదిగూడ మున్సిపల్ కార్యాలయంలో మేయర్ జక్క వెంకట్ రెడ్డి,కమీషనర్ ఇస్లావత్ నమ్య ఆధ్వర్యంలో "సోర్స్ సెగ్రిగెషన్" పై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా నగర పరిధిలో క్షేత్ర స్థాయిలో తడి, పొడి, హానీకారక చెత్త వేరుచేసి స్వీకరించడంలో ఏర్పడుతున్న సమస్యలను అడిగి తెలుసుకోవడంతో పాటు ప్రజల నుండి వస్తున్న ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. మేయర్ జక్క వెంకట్ రెడ్డి మాట్లాడుతూ. ప్రజలందరూ తప్పనిసరిగా తడి,పొడి,హానికారక చెత్తను "సోర్స్ సేగ్రిగేషణ్" పద్ధతి ద్వారా వేరు చేసి స్వచ్ఛ ఆటోలకు అందించాలని సూచించారు.స్వచ్ఛ ఆటో కార్మికులు అధికారుల సూచనలు సలహాలు పాటిస్తూ ఇంటింటికి తిరిగి చెత్త సేకరించాలని తెలిపారు.ఒకరోజు చెత్త సేకరించ కపోతే ఆచెత్త రోడ్డుమీద పడుతుందని



దీంతో ఈగలు దోమలు స్వైరవిహారం చేస్తూ ప్రజలకు విషజ్వరాలు వ్యాపించే అవకాశం ఉందని అన్నారు.అధికారుల సూచనల ప్రకారమే డబ్బులు వసూలు చేసుకోవాలని ఎక్కువ డిమాండ్ చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.చెత్త సేకరించడం లేదని ప్రజల నుండి ఫిర్యాదులు అందితే ఆటో కార్మికుల పై చర్యలు తీసుకోవాల్సి వస్తుందని అన్నారు. స్వచ్ఛ కార్మికులకు మాస్క్,చేతికి గ్లౌస్ లు,యూనిఫామ్, బూట్లు, మొదలైనవి అందించాలని అధికారులకు అదేశించారు.అవసరమైతే మారిన్ని ఆటోలు కొనుగోలు చేయనున్నట్లు స్పష్టం చేశారు.నగర పరిధిలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నుండి పెరుగుతున్న కాలుష్యం మరియు దాని ప్రమాదకరమైన ప్రభావాలు ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు వాటి నివారణకు "బర్తన్ బ్యాంక్ (స్టీల్ పాత్రల బ్యాంక్)" లను ఏర్పాటు చేసామన్నారు. చిన్న చిన్న ఫంక్షన్‌లలో కూడా




ప్రజలు ప్లాస్టిక్‌ను ఎక్కువగా వినియోగిస్తున్నారు దీని వల్ల పెద్దఎత్తున వ్యర్థాలు ఉత్పన్నమవుతున్నాయి, కావున పుట్టినరోజు వేడుకలు, వివాహం మరియు ఇతర పార్టీలలో సింగల్ యూస్ ప్లాస్టిక్ వాడకాన్ని నియంత్రణ చేయడానికి వీటిని వినియోగించుకొని స్వచ్ఛ పీర్జాదిగూడ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కాగలరు.కమీషనర్ మాట్లాడుతూ రోడ్లపై చెత్త వేయడం ద్వారా కలిగే అనర్థాల గురించి సూచిక బోర్డులు ఏర్పాటు చేయడంతో పాటు సామాజిక మధ్యమాలు, స్వచ్ఛ ఆటోలతో అనౌన్స్మెంట్ ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని అయినప్పటికీ కొంతమంది బహిరంగ ప్రదేశాలు,రోడ్లు,ఖాళీ ప్రదేశాలు, నాలాలు, కాలువలు, మార్కెట్ ప్రదేశాలు తదితర ప్రాంతాలలో చెత్తను వేస్తున్నారని అందుకోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి రోడ్లపై చెత్త వేస్తున్న వారిని గుర్తించి వారికి అవగాహన కల్పించడంతో పాటు జరిమానాలు విధించడం జరుగుతుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బచ్చ రాజు,మధుసూదన్ రెడ్డి, ఏంపల్ల అనంత రెడ్డి, దొంతిరి హరిశంకర్ రెడ్డి, నాయకులు లేతాకుల రఘుపతి రెడ్డి, యాసరం మహేష్, ఈశ్వర్ రెడ్డి,మేనేజర్ జ్యోతి, ఐటిసి ప్రతినిధులు,వార్డ్ ఆఫీసర్లు, స్వచ్ఛ కార్మికులు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలపై ఉక్కుపాదం మోపుతాం..

**-గంజాయి రహిత పోలీస్ స్టేషన్‌గా తీర్చిదిద్దేందుకు కృషి**
**-మహిళలు, చిన్నారులపై జరిగే నేరాలపై కఠినంగా వ్యవహరిస్తాం**
**-గంజాయి ఉత్పత్తి, సరఫరా చేసే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం**
**-గంజాయి అరికట్టడంలో పాలకుర్తి ప్రజలు బాధ్యత వహించాలి**
**-పాలకుర్తి సర్కిల్ ఇన్స్ పెక్టర్ విశ్వేశ్వర్**

పాలకుర్తి, జనవరి 12(వాస్తవ తెలంగాణ):మత్తు పదార్థాలపై ఉక్కు పాదం మోపుతామని పాలకుర్తి సిఐ విశ్వేశ్వర్ అన్నారు. శుక్రవారం పాలకుర్తి మండల కేంద్రంలోని పాన్ షాప్, కిరాణం, బేకరి షాపులలో తన సిబ్బందితో కలిసి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ మత్తు పదార్థాలపై ఉక్కుపాదం మోపి పాలకుర్తిలో గంజాయి, గుడుంబా, గుట్కా రహిత నియోజకవర్గంగా మార్చేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. గంజాయిని వినియోగిస్తున్న వారిపై, ఉత్పత్తి, సరఫరా చేసే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరికలు జారీ చేశారు.మహిళలు, చిన్నారులపై జరిగే నేరాలపై కఠినంగా వ్యవహరించాలని, విచారణ దర్యాప్తులో ఉన్న కేసులను త్వరగా ఛేదించాలని పేర్కొన్నారు. మత్తు పదార్థాల సరఫరా, ఉత్పత్తి వినియోగంపై పోలీసు సిబ్బంది నిఘా ఉంచి సంబంధికులపై ఉక్కుపాదం మోపాలని అన్నారు.యువత గంజాయి, డ్రగ్స్ వంటిమత్తు



వ్యసనాలకు బానిసై అనారోగ్య బారిన పడడమే కాకుండా ఆర్థిక నేరాలకు పాల్పడుతున్నారని అన్నారు. గ్రామ పోలీస్ అధికారులు తమ గ్రామాలకు కేటాయించిన గ్రామాలు, పట్టణాలలో ఇండ్ల దగ్గర పంట పొలాలలో గంజాయి మొక్కలు దొరికినా సంబంధికులపై పీడీ యాక్టు కేసులు నమోదు చేయాలని సూచించారు. పాలకుర్తి నియోజకవర్గంలో గంజాయి, గుట్కా, గుడుంబా సమూలంగా అరికట్టడంలో పాలకుర్తి ప్రజలు కూడా బాధ్యత తీసుకోవాలని కోరారు. గంజాయిని అరికట్టడంలో కృషి చేసిన పోలీస్ అధికారులకు ప్రత్యేక రివార్డ్ ను అందజేస్తామని ఆయన వెల్లడించారు. గంజాయి రహిత పోలీస్ స్టేషన్‌గా తీర్చిదిద్దేందుకు కంకణ బద్దులమై ఉంటామని ప్రమాణం చేయించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో పాలకుర్తి, కొడకండ్ల,దేవరుప్పుల ఎస్సైలు తాళ్ళ శ్రీకాంత్,శ్రవణ్ కుమార్, శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు.

# ఐవిఎఫ్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు

పాలకుర్తి,జనవరి 12 (వాస్తవ తెలంగాణ): లయన్స్ క్లబ్ అఫ్ సేవభారతి, అంతర్జాతీయ ఆర్య వైశ్య సంఘం మరియు సుధా టెక్నో స్కూల్ సౌజన్యంతో పంచగుళ్ల వద్ద ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీలో మహిళలు, యువతులు, విద్యార్థినులు అధిక సంఖ్యలో పాల్గొని రకరకాలైన ఆలోచనలను, సంక్రాంతి పండుగ గొప్పతనాన్ని, దేశభక్తి ని పెంపోందించేలాగా, సృజనాత్మకమైన పద్ధతులల్లో రంగవల్లులు వేసి అలరించారు ఇలా ముగ్గుల పోటీలు నిర్వహించడం లయన్స్ క్లబ్ కు, ఐవిఎఫ్ సంస్థలకు అభినందనీయం అని ముఖ్య అతిధులుగా విచ్చేసిన లయన్స్ క్లబ్ జిల్లా ఉప గవర్నర్ కుందూరు లయన్ వెంకట్ రెడ్డి , ఐవిఎఫ్ జిల్లా అధ్యక్షులు బీజ్జల నవీన్ గుప్తా ,సి.ఐవిశ్వేశ్వర్, గంట రవీందర్, జడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాస్,ఎర్రబెల్లి రాఘవ రావు, ఉప సర్పంచ్ తరాల చంద్రబాబు, ఎంపీటీసీ కమ్మగాని పుష్పలీల నాగన్న, డాక్టర్ ఎం బుచ్చిరెడ్డి, స్థానిక ఎస్ ఐ శ్రీకాంత్, నాయకులు గంగు కృష్ణమూర్తిలి, మాచర్ల పుల్లయ్య, తమ్మి కృష్ణమూర్తి,కరుణాకర్ రెడ్డి, నాగన్న, పరమేశ్వర్, చెన్నూరి వెంకటేశ్వర్లు వైశ్య సంఘం మండల అధ్యక్షులు బీజ్జల సోమన్న, జిల్లా నాయకులు రాపాక ఉదయ్,యూత్ అధ్యక్షులు రాపాక వెంకటేష్, అల్లాడి వెంకటేశ్వర్లు, రాపాక రమేష్ మహిళా క్లబ్ అధ్యక్షులు చెన్నూరి అంజలి, జోన్ చైర్మన్ నంగునూరి రవీందర్, పన్నీరు వెంకన్న, వార్డ్ సభ్యులు సోమన్న, ఎల్లయ్య, మధు, లక్ష్మణ్,రమేష్,ఇమ్మడి దామోదర్,మాధంశెట్టి భాస్కర్, సలేంద్ర సంపత్, మారం రవి కుమార్, సోమేశ్వర్ రావు తదితరులు ముగ్గులను పరిశీలించి పాల్గొన్న పోటీదారులందరికి, చీరలను,బహుమతులను అందచేశారు.సంప్రదాయాకమైన వస్త్రాధారణలో వచ్చిన ఆడపిల్లలకి ప్రత్యేకంగా బహుమతులులి అందించారు,ఈ ఆనవాయితీ ఇలాగే




కొనసాగాలని, మహిళలు ముగ్గులు వేయడంలో పోటీ పడాలని మన సంప్ర దాయాలను, మన దేశ భక్తిని పెంపోందించుకోవాలని కోరారు, ఈ కార్యక్రమాన్ని రీజియన్ చైర్మన్, సుధా టెక్నో స్కూల్ డైరెక్టర్, వైశ్య సంఘం జిల్లా కోశాధికారి అయినా రాపాక విజయ్ దంపతులులి సమన్వయము చేశారు. సిమెంట్ బెంచీల అందజేత పాలకుర్తి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పాలకుర్తి మండలంలో వివిధ గ్రామాలకు గతంలో ఏడు బాడీ ఫ్రీజర్లు ఇవ్వడం జరిగింది అని, అలాగే 70 సిమెంట్ బెంచీలు అందచేశామని అందులో భాగంగా మూడు బెంచీలను పంచగుళ్ల వద్ద భక్తుల సౌకర్యార్థం ఈ రోజు ఉప గవర్నర్ వెంకట్ రెడ్డి గారి చేతుల మీదుగా అందచేశారు ఈ కార్యక్రమం లో రీజియన్ చైర్మన్ రాపాక విజయ్, జోన్ చైర్మన్ నంగునూరి రవీందర్, సీనియర్ నాయకులు రాఘవ రావు, డాక్టర్ బుచ్చిరెడ్డి,ఉపాధ్యక్షులు మాచర్ల పుల్లయ్య,చెన్నూరి వెంకటేశ్వర్లు ఇమ్మడి దామోదర్, రాపాక రమేష్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల క్యాలెండర్ ఆవిష్కరించిన తహసీల్దార్

పాలకుర్తి,జనవరి 12 (వాస్తవ తెలంగాణ): తెలంగాణ రాష్ట్ర దివ్యాంగుల సమితి ( టీఆర్డీఎస్) 2024 క్యాలెండర్ ను పాలకుర్తి తహసీల్దార్ టి. వెంకటేశ్వర్లు లాంచనంగా ఆవిష్కరించారు. గురువారం పాలకుర్తి తహసీల్దార్ కార్యాలయంలో టిఆర్డీఎస్ నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు రావుల సత్యనారాయణ అధ్యక్షతన తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆవిష్కర్తగా వ్యవహారించిన తహసీల్దార్ వెంకటేశ్వర్లు టీఆర్డీఎస్- క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగులకు శుభాకాంక్షలు తెలుపుతూ రాబోయే కాలంలో మరెన్నో క్యాలెండర్లు తీసుకురావాలని ఆఖాక్షించారు. ఈ కార్యక్రమంలో టీఆర్డీఎస్ రాష్ట్ర కన్వీనర్ దామెర రమేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు దీకొండ నరేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి నకీర్త మల్లేష్, జిల్లా ఉపాధ్యక్షుడు మంద ఎల్లయ్య,జిల్లా నాయకులు చారబుడ్ల సురేష్ రెడ్డి,కున్సత్



రెడ్యానాయక్,నియోజకవర్గ అధ్యక్షుడు షీల అంజయ్య, ఉపాధ్యక్షుడు గుగులోత్ శ్రీనివాస్, మండల అధ్యక్షుడు మద్దికుంట్ల స్వామీ, ఉపాధ్యక్షుడు గుమ్మడిరాజు మధు, నాయకులు చిట్యాల సంధ్య, గండికోట రాజు తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ న్యాయవాది పోట్లూరి శ్రీనివాసులు నివాసంలో ఆత్మీయకలయిక.

కావలి(వాస్తవ తెలంగాణ ప్రతినిధి) :సీనియర్ న్యాయవాది ,ఏ.జి.పి (మాజీ)పోట్లూరు శ్రీనివాసులు ఇంట శుక్రవారం సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి .పండుగకు రెండు రోజులు ముందే పండుగ శోభ నెలకొంది ప్రతి ఏడాదిలాగే ఈ ఏడాది కూడా సంక్రాంతి సంబరాలు కార్యక్రమం ఆయన నిర్వహించారు.భిన్నత్వంలో ఏకత్వం అదే భారతీయత మతం అంటే మానవత్వమని ప్రబోధించిన స్వామి వివేకానంద జయంతికూడా ఈ రోజు జనవరి 12 నే కావడం మరొక విశేషం. సంక్రాంతి సందర్భంగా వారి ఇంట ప్రతి ఏడాది ముస్లిం, క్రైస్తవ సోదరులతో పాటు ఇతర ఆత్మీయులతో ఆనందాన్ని పంచుకోవడం ఆనవాయితీ అందరిని తన ఇంటికి ఆహ్వానించి వారికి ప్రేమ విందు ఏర్పాటు చేస్తారు ఈ సందర్భంగా పోట్లూరి శ్రీనివాసులు మాట్లాడుతూ తమ తండ్రి దివ్య శ్రీ డాక్టర్ " పోట్లూరి కోటిలింగం కాలం నుండి తమ ఇంట ఈ ఆత్మీయ కలయిక పరంపర కొనసాగుతున్నదని దానిని తాముకుడా కొనసాగిస్తున్నామని తెలిపారు.ఇంటికి వచ్చిన అతిధులను పోట్లూరి శ్రీయనివాసులు వారి సతీ మణి, కుమారుడు ,సోదరుడు డాక్టర్" వెంకట్రావు ఆయన కుమారుడు సాదరంగా ఆహ్వానించి ఆత్మీయంగా పలకరించారు ఈ కార్యక్రమానికి పట్టణ ప్రముఖులు ,ప్రాణదాత డాక్టర్" ఎన్. ప్రభాకర్ నాయుడు ,కావలి టిడిపి ఇంచార్జ మాలె పాటి సుబ్బానాయుడు ,సత్యసాయి జిల్లా తెలుగుదేశం నాయకుడు



మహేష్,వారి సోదరుడు తో పాటు ఐ.ఎం.ఏ కావలి శాఖ అధ్యక్షుడు డాక్టర్ కామంచి సుబ్బారావు,సీనియర్ పాత్రికేయులు సిద్ధి జయ ప్రతాప్ రెడ్డి,కాలమిస్ట్ డాక్టర్" ఎస్.బాబూరావు,మాజీ మండల ఉపాధ్యక్షుడు పులగం రామారావు,కాపు నాయకుడు నిమ్మల పల్లి శీనయ్య,వైసీపీ కార్యకర్త నాగి శెట్టి మాల కొండయ్య,షేక్ చిన్నయ్య,పంగా వెంగల్ రెడ్డి,తదితరులతోబుపాటు పలువురు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు. డాక్టర్ ఎన్.పి.ని ,మాలె పాటిని పోట్లూరి శీనయ్య కుటుంబం శాలువాలతో సత్కహరించింది.

# మర్రిపాడులో జన్ బాగీదరి కార్యక్రమం నిర్వహించిన ఎంపిడిఓ నాగమణి

మర్రిపాడు(వాస్తవ తెలంగాణ ప్రతినిధి) :మర్రిపాడు మండలంలో జన్ బాగీదరి కార్యక్రమంలో భాగంగా జనవరి 8 నుండి పలు కార్యక్రమాలు చేపట్టినట్లు ఎంపీడీవో నాగమణి తెలిపారు. సామాజిక సమతా సంకల్ప క్రింద గ్రామ సచివాలయాలు,ప్రభుత్వ కార్యాలయాలలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహించి నాలుగు రోడ్ల కూడలిలో మానవహారంగా ఏర్పడిఅంబేద్కర్ రాజ్యాంగం రచనలను కొనియాడుతూ నినాదాలు చేశారు.అలాగే 19వ తేదీన విజయవాడలోముఖ్యమంత్రి వైస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టించబోతున్న అంబేడ్కర్ విగ్రహ ప్రతిష్టకు 18వ తేదీన ప్రతి గ్రామ సచివాలయం పరిధి నుండి 5మంది చొప్పున బయలుదేరనున్నట్లు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల వైసీపీ మాజీ కన్వీనర్ గంగవరపు శ్రీనివాసులు నాయుడు, ఈవో పి ఆర్ డి మస్తాన్ ఖాన్, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో సునీల్ కుమార్, ఏబీఎన్ బుజ్జమ్మ, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రవితేజ



పలుప్రభుత్వ కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతిభ పాఠశాల లో ఆహార సంబరాలు ఘనగ్గ జరుపుకున్నారు

వాస్తవ తెలంగాణ న్యూస్ మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం పరిధిలోని కైసర్ నగర్ లో సాధన ప్రతిభ పాఠశాలలో ఆహార సంబరాలు జరుపుకున్నారు.ఈ కారిక్రమంలో పాఠశాల కరెస్పాండెట్ జి.ప్రవీణ్ రెడ్డి. కవిత రెడ్డి మరియు గవర్నమెంట్ ఆఫీసర్ వివిధ పాఠశాలల కరెస్పాండట్లు టీచర్లు ఈ కారిక్రమానికి ముఖ్య అతిధులుగా విచ్చేశారు.వారు విద్యార్థుల ప్రతిభాను.వంటకాల రుచుల ప్రదర్శనను మెచ్చుకొని విద్యార్థులను అభినందించారు.ప్రధానోపాధ్యాయురాలు సవిత ఉపాధ్యాయులు విద్యార్థుల కృషి అభినందనీయం అని అన్నారు.



## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఆదర్శ విద్యార్థులు ఎంపిక

జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్:సంగారెడ్డి జిల్లా బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల విద్యార్థులు ఖుషి, బిక్కిలు రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపల్ శైలజ పిడి శశిరేఖలు సంయుక్తంగా గురువారం పేర్కొన్నారు. ఈ నెల 11 నుంచి 14వ తేదీ వరకు సిద్దిపేటలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో వీరు పాల్గొంటున్నట్లు వెల్లడించారు.



# వివేకానంద అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలి

**వంటేరు ప్రతాప్ రెడ్డి**

తూప్రాన్ మనోహరబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : వివేకానంద అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవల్సిన అవసరం ఉందని అటవీ అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి అన్నారు. వివేకానంద జయంతి పురస్కరించుకొని తూప్రాన్ పట్టణంలో మున్సిపల్ చైర్మన్ రవీందర్ గౌడ్, రాష్ట్ర సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు చిట్కుల మహిపాల్ రెడ్డిలతో కలిసి వివేకానంద యూత్ వారి వివేకానంద విగ్రహాన్ని ఆవిష్కరణ చేశారు.అదే విధంగా వివేకానంద జయంతి వేడుకలు మనోహరాబాద్ మండలం లో ఘనంగా జరిగాయి. వేడుకలలో భాగంగా మనోహరాబాద్ మండలం లొని పర్కిబండ గ్రామంలో వివేకానంద యూత్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా జరిపారు. విగ్రహ దాత కర్కల ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో వివేకానంద విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అదేవిదంగా కాళ్లకల్,మనోహరాబాద్ తదితర గ్రామాలలో జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమం లో ఎలక్షన్ రెడ్డి,



పిఏసిఎస్ చైర్మన్ మెట్టు బాలకృష్ణ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ లు ,వివేకానంద యూత్ సభ్యులు, మన్నే దర్మేందర్, జావీద్, ముస్తఫా,అరవింద్ రెడ్డి, దామోదర్ రెడ్డి, వీరస్వామి గౌడ్,విక్రమ్ సింగ్, శ్రీరామ్, గణేష్,సాయిలు,రాజు, సాయి,అక్షయ్,కిరణ్ తదితరులు కౌన్సిలర్ లు పాల్గొన్నారు.

## తల్లిదండ్రుల జ్ఞాపకార్థం వితరణ

మనోహరబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : కుమారుడి అకాల మరణాన్ని తట్టుకోలేక మనోవేదన తో తల్లిదండ్రులు రోడ్డు ప్రయాణంలో ప్రమాదానికి గురై తల్లిదండ్రులు మృతి చెందగా వారి జ్ఞాపకాలకు గుర్తుగా ఏదయినా ఉండాలని భావించి మనోహరాబాద్ మండలం పర్కిబండ గ్రామానికి చెందిన గోసు కిరణ్ వారి తల్లిదండ్రులు, సోదరుడి గుర్తుగా గ్రామ పంచాయతి కూడలిలో ప్రయాణికులు కూర్చోవడానికి వీలుగా సిమెంట్ బల్లలను ఏర్పాటు చేయించారు. శుక్రవారం గ్రామంలోని తన మిత్ర బృందం సమక్షంలో వాటిని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమం లో ఉపేందర్ రెడ్డి, శ్రీరామ్, విక్రమ్ సింగ్, గణేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.



# స్వామి వివేకానంద చూపిన మార్గం, మాజీ మంత్రి ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, కౌన్సిలర్ కొడే మహేష్ కురుమ.

మేడ్చల్ వాస్తవ తెలంగాణ న్యూస్: మేడ్చల్ పట్టణంలో స్వామి వివేకానంద విగ్రహ ప్రతిష్ఠ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వామి వివేకానంద 161వ జయంతి వేడుకలకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యేచామకూర మల్లారెడ్డి మేడ్చల్ మున్సిపల్ కౌన్సిలర్ కొడే మహేష్ కురుమ, పాల్గొని స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి,కౌన్సిలర్ కొడే మహేష్ కురుమ మాట్లాడుతూ బలమే జీవితం... బలహీనతయే మరణం అంటూ లాంటి ఎన్నో సూక్తులు యువతను బలహీనతను అధిగమిస్తూ నిత్యం మానసికంగా దృఢత్వంగా తయారయ్యేందుకు ఎంతగానో ఉపయోగపడతాయని ప్రతి ఒక్కరూ స్వామి వివేకానంద చూపిన మార్గాన్ని ఆచరించాలన్నారు, కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపల్ చైర్ పర్సన్ మర్రి దీపికా నర్సింహ్మా రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ చీర్ల రమేష్ కురుమ, మేడ్చల్ పట్టణ మాజీ ఉప సర్పంచ్ మర్రి నర్సింహ్మా రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్స్ జాకట దేవరాజ్ ,కొడే మహేష్ కురుమ తుడుంగణేష్, బత్తుల శివకుమార్ యాదవ్,ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ మహబూబ్ ఆలీ,సాటే నరేందర్ వంజరి,అత్వెల్లి సందీప్ గౌడ్, సీనియర్ నాయకులు నడికొప్పు బాల మల్లేష్ ముదిరాజ్, మల్లికార్జున్ స్వామి,మేడ్చల్ మున్సిపాలిటీ బీ ఆర్



ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ దుబ్బ రామస్వామి ముదిరాజ్, మున్సిపాలిటీ బీ ఆర్ ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు మోహన్ రెడ్డి,బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు కొడే నాగేందర్ కురుమ,పెంజర్ల భాస్కర్ యాదవ్,మొలంగిరి విజయ్ కుమార్ చారి,కొడే శ్రీశైలం కురుమ. తాళ్ళపల్లి రాజు గుప్తా,చంద్రశేఖర్ గుప్తా,విజయ్ కుమార్, మల్లేష్ స్వామి వివేకానంద విగ్రహ ప్రతిష్ఠ కమిటీ సభ్యులు, బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# జోనల్ కమీషనర్ అభిలాష అభినవ్ కి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు

కూకట్ పల్లి (వాస్తవ తెలంగాణ )కూకట్ పల్లి జోనల్ కార్యాలయంలో నూతనంగా భాద్యతలు స్వీకరించిన జోనల్ కమీషనర్ అభిలాష అభినవ్ ఐఏఎస్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాన్ని అందజేసీ శుభాకాంక్షలు తెలిపిన కూకట్ పల్లి నియోకజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ కూకట్ పల్లి నియోకజవర్గ కో ఆర్డినేటర్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం . అనంతరం కూకట్ పల్లి నియోజక వర్గంలోని నాలాల కబ్జాల గురించి, స్థానికంగా ఉన్న సమస్యల గురించి కమీషనర్ కి వివరించారు . ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి పుష్పా రెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, కాంటెస్టెడ్ కార్పొరేటర్లు దండుగుల యాదగిరి, గోపిశెట్టి రాఘవేందర్, సయ్యద్ బాబు, టోచర్, సూరజ్ తివారి, బేగంపేట రవ-సేష్, శేరి సతీష్ రెడ్డి, డివిజన్స ప్రెసిడెంట్లు మధు గౌడ్, కృష్ణ రాజ్ పుత్,




మేకల రమేష్, కుక్కల రమేష్, మల్లికార్జున్ యాదవ్, తమ్మినేని ప్రవీణ్, సత్యనారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పీజేఆర్ 76వ జయంతి వేడుకలు

కూకట్ పల్లి (వాస్తవ తెలంగాణ ) :స్వర్గీయ మాజీ సీఎల్పీ నేత పి జనార్ధన్ రెడ్డి 76వ జయంతి వేడుకలు కూకట్ పల్లి నియోజకవర్గం లో పలు ప్రాంతాలలో ఘనంగా నిర్వహించారు ప్రధానంగా కెపిహెచ్బి, బాలాజీ నగర్ డివిజన్ లో పి జె ఆర్ ముగ్గుల పోటీ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి, కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ ముఖ్యఅతితులుగా పాల్గొన్నారు, దాదాపుగా 150 మందికి పైగా మహిళలు పాల్గొని పిజెఆర్ రంగోలి ముగ్గుల పోటీలు నిర్వహించారు, విజేతలుగా గెలుపొందిన వారికి జిల్లా అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి నియోజకవర్గ ఇన్చార్జి బండి రమేష్ చేతుల మీదుగా ప్రథమ బహుమతి పదివేల రూపాయలు ద్వితీయ బహుమతి రెండు ఐదు వేలు తృతీయ బహుమతి ముగ్గురికి మూడు వేలు చొప్పున అందజేశారు మిగతా పాల్గొన్న మహిళలకు కాన్సిలేషన్ బహుమతులను అందజేశారు . ఈ




కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కూకట్పల్లి నియోజకవర్గ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి , కొప్పిశెట్టి తినేశ్ , అరవింద్ రెడ్డి ,రాజేష్ ,పని, ప్రవీణ్ కుమార్ ,రజిత ,రేష్మ మారుతి ,వాణి ,సుజాత ,మనీ తదితరులు పాల్గొన్నారు

# శోభ యాత్రలో సంగారెడ్డి ఎస్పీలిజడ్జి పూజలు.

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ :సంగారెడ్డి శివారులోని వైకుంఠపురానికి బయలుదేరిన శ్రీ వెంకటేశ్వర స్వామి రథయాత్ర మార్గమధ్యలో జిల్లా జడ్జి కృష్ణ కుమార్, ఎస్పీ రూపేష్ పాల్గొని స్వామివారికి పూజలు చేసి. ఈ మేరకు రామానుజ జీయర్ స్వామి వీరిని ఆశీర్వచనం చేశారు అనంతరం వైకుంటపురం ప్రధాన అర్చకులు కందడై ప్రధాన చార్యులు వరదాచార్యులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఇందులో డిఎస్పి ఇతర పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు రథయాత్రలో భాగంగా సంగారెడ్డి పోతిరెడ్డిపల్లి చౌరస్తా నుంచి వైకుంటపురం వరకు జరగడం మూలంగా సంగారెడ్డి పట్టణవాసులు ఇతర గ్రామాల నుంచి వచ్చినటువంటి ప్రజలు. అందరూ రథయాత్రలో పాల్గొన్నారు భాజా భజన్నతో రంగవల్లిలతో కూచిపూడి నాట్యాలతో శ్రీ వెంకటేశ్వర స్వామి రథయాత్రను వైకుంటపురం వరకు చాలామంది బాక్తులు పాల్గొని దర్శనం చేసుకున్నారు.



# స్వామి వివేకానంద జయంతి వేడుకల్లో చింత ప్రభాకర్

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ :స్వామి వివేకానంద బోధనలు యువతకు స్ఫూర్తిదాయకమని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ అన్నారు స్వామి వివేకానంద 161వ జయంతి సందర్భంగా సదాశివపేట పట్టణంలోని స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు.. బలమే జీవితం బలహీనతే మరణం అంటూ లాంటి ఎన్నో సూక్తులు యువతను బలహీనతను అధిగమిస్తూ నిత్యం మానసికంగా దృఢంగా తయారయ్యేందుకు ఎంతగానో స్వామి వివేకానంద చూపిన మార్గాన్ని అందించాలని అన్నారు. నేటి యువత కోసం స్వామి వివేకానంద ఆదర్శం అని కొనియాడారు కార్యక్రమంలో ఎంపిటిసి టిఆర్ఎస్ పట్టణ మండల అధ్యక్షులు కౌన్సిలర్లు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# నూతన జోనల్ కమిషనర్ అభిలాష అభినవ్ ఐఏఎస్ అధికారిణినీ కలిసిన పాత్రికేయులు

కూకట్ పల్లి (వాస్తవ తెలంగాణ ) :కూకట్ పల్లి నూతన జోనల్ కమీషనర్ గా బాధ్యతలు స్వీకరించిన అభిలాష అభినవ్ ఐఏఎస్ అధికారిణిని గురువారం రోజు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేసిన కూకట్ పల్లి పాత్రికేయులు వెంకటేశ్వర్లు,ఎర్ర యాకన్న, పుట్టి నగేష్, కైలాష్,నాగుల అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.



# "దత్త గాన లహరి" సీడి ఆవిష్కరణ

బాపట్ల జిల్లా వాస్తవ తెలంగాణ న్యూస్ :బాపట్ల శంకర విద్యాలయం వేదికగా శ్రీ రావినూతల శ్రీరామమూర్తి రచించిన "దత్త గాన లహరి" పుస్తకము మరియు సీడి ఆవిష్కరణ మహోత్సవ కార్యక్రమాన్ని దత్తాత్రే-య స్వామి సన్నిధిలో వారి కుటుంబ సభ్యులు ఘనంగా నిర్వహించారు. కుటుంబ సభ్యులు మాట్లాడుతూ నాటక రంగంలో, సాహిత్య రంగంలో రావినూతల ఎంతో కృషి చేసి విశేష గుర్తింపు పొందారని, దత్త గాన లహరి ద్వారా భక్తి పాటల్ని ప్రచారం చేయటం పూర్వజన్మ సుకృతం అని వారు తెలియజేశారు. ప్రముఖ సంగీత విద్వాంసురాలు జె.నాగ పూర్ణ రమాదేవి మాట్లాడుతూ దత్తాత్రేయ గీతాల్ని స్వరపరటం సంతోషకరమని, వారి శిష్య బృందమే దత్త గీతాల్ని ఆలపించారని, స్థానిక వి.ఆర్. డిజిటల్ స్టూడియోలో ఆడియో, వీడియో రూపకల్పన జరిగిందని తెలియజేశారు. అనంతరం రావినూతల కుటుంబ సభ్యులు గాయనీమణుల్ని, కళాకారుల్ని సత్కరించారు. ఈ కార్యక్రమంలో



రావినూతల కుటుంబ సభ్యులు ప్రకాష్, అన్నపూర్ణ, శేషసాయి ఆనంద్, వి.ఆర్. క్రియేషన్స్ డైరెక్టర్ కె. చంద్రశేఖర్, ఏ.ఎస్. చలపతిరావు, శిఖరం భుజగేంద్రమౌళి, వెంకు సనాతని మరియు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# 3 వ రోజు ధర్నా చేస్తున్న బాపట్ల న్యాయవాదుల సంఘం

బాపట్ల జిల్లా వాస్తవ తెలంగాణ న్యూస్ : భూ యాజమాన్య హక్కు వ్యతిరేకంగా చట్టాన్ని రద్దు చేయాలని బాపట్ల లో మూడు రోజులుగా బాపట్ల పాత బస్టాండ్ సెంటర్ వద్ద ధర్నా నిర్వహిస్తున్న బాపట్ల న్యాయవాదులు మరియు బార్ అసోసియేషన్ వాళ్లు అందరూ కలిసి ధర్నా నిర్వహించినారు.న్యాయవాదుల సంఘం సెక్రెటరీ ఇమ్మడి శెట్టి బాలయ్య మాట్లాడుతూ ఈ ధర్నా న్యాయవాదులు తమ కోసం చేసే సమ్మె మాత్రము కాదు ఇది ఆంధ్రప్రదేశ్ ప్రజలు ప్రజలందరికీ అందరికీ, ఆంధ్రప్రదేశ్ భూ యాజమాన్యులు రైతులు భవన యా-జమానులు ఇళ్ల స్థలాల యాజమానులు మరియు భూమి కలిగిన వారి అందరి సమస్య హక్కుదారుని భూమిపై సమస్య వస్తే వారి హక్కు నిర్ధారించుటకు సివిల్ కోర్టులో దావా దాఖలు చేసే హక్కును హరించిన రాజకీయ జోక్యంతో టైటలి%శీ%క్ ఆఫీసర్ వారు నిర్ణయించే కబ్జాదారులకు అనుకూలంగా ఉన్న ఈ చట్టం రద్దు చేయాలని న్యాయవాదులు అయిన మేము ప్రజలు తరఫున పోరాటం చేస్తూ విధులు బహిష్కరించి ఉద్యమం చేస్తున్నాము దీనిని ప్రజలందరూ అర్థం చేసుకొని




మా ఈ ధర్నాకు మాకు మద్దతు తెలిపినారు.ఈ ధర్నాకు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ , భీమ లీల కృష్ణ , సెక్రెటరీ ఐ బాలకృష్ణ, ప్రేమ్ చందు, శ్రీహరి ప్రసాద్, కొసన వీర శేఖర్, దివ్య, ఆకాంక్ష , విన్నకోట సత్య ప్రసాద్, టీ కృష్ణారావు, కనక రెడీ, నాగలక్ష్మి , బండి రామ మూర్తి తదితరులు ధర్నాలో పాల్గొన్నారు

# కష్టపడ్డ వారికి పార్టీలో గుర్తింపు లేదు

**చింతలపూడి ఎమ్మెల్యే ఎలిజా**

చింతలపూడి వాస్తవ తెలంగాణ న్యూస్ : ఏలూరు జిల్లా చింతలపూడి ఎమ్మెల్యే ఎలిజా వైసీపీ పట్ల తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తుంది.వైసీపీ ఇన్చార్జిగా కంభం. విజయ రాజును నియమిస్తూ పార్టీ ప్రకటించిన నేపథ్యంలో ఎలీజా స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెత్తనదారుల కోసం నన్ను పక్కన పెట్టడం జరిగిందన్నారు.నియోజకవర్గంలో జరిగే రాజకీయ పరిణామాలు 80% వరకు జగన్ దృష్టికి వెళ్లడం లేదని.అలాగే పార్టీలో కష్టపడిన వారికి సరైన గుర్తింపు లేదని నాకు కూడా ఇప్పుడే అర్థమైందని ఎలిజా అన్నారు. ఏ వర్గానికి సంబంధించి కాకుండా న్యూట్రల్ గా మరొకరికి ఎమ్మెల్యే సీటు ఇచ్చి ఉంటే దగ్గరుండి నేనే గెలిపించేవాడినని అన్నారు.అలా కాకుండా నాపై పెత్తని దారితనం చేసిన వారి మనుషులకు ఇవ్వడం పట్ల నేను వెతికిస్తున్నానని ఎమ్మెల్యే అన్నారు. త్వరలో నన్ను నమ్ముకున్న వారితో సంప్రదించి ఒక నిర్ణయం తీసుకుంటానని ఎమ్మెల్యే ఎలిజా అన్నారు.



# టిడిపి గెలుపు తథ్యం రెట్టింపు ఉత్సహంతో ప్రతి ఒక్కరు పనిచేయండి

బాపట్ల జిల్లా వాస్తవ తెలంగాణ న్యూస్ :వేగేశన నరేంద్ర వర్మ బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బాపట్ల నియోజకవర్గములోని ప్రతి ఇంటికి తెలుగుదేశం పార్టీని చేరువ చేయడమే లక్ష్యంగా బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వేగేశన నరేంద్ర వర్మ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇంటింటికి తెలుగుదేశం మీ మాటే - నా బాట,భవిష్యత్ కు గ్యారంటీ కార్యక్రమం లో భాగంగా నేడు కర్లపాలెం మండలం, పెదపులుగువారి పాలెంలి గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులతో కలసి వెళ్లి తెలుగుదేశం పార్టీ విధి విధానాలు వివరిస్తూ మహిళలకు చీర, నిత్యావసర వస్తువులు తెచ్చుకునే సంచి, తన గురించి తెలియజేసే కరపత్రాన్ని అందజేసి ఆశీర్వదించమని కోరారు. అనంతరం భవిష్యత్ కు గ్యారంటీ పత్రాలలో వారి కుటుంబ సభ్యుల వివరాలు నమోదు చేసి భవిష్యత్తు గ్యారెంటీ సంక్షేమ పథకాలు గురుంచి వివరించిన బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జ్ వేగేశన నరేంద్ర వర్మ ముందుగా వేగేశన నరేంద్ర వర్మ పోలేరమ్మ తల్లి దేవాలయం నందు ప్రత్యేక పూజలు చేసారు. అనంతరం ఆయనను గ్రామములో మేళతాలలమధ్య, భారీ ఎత్తున గ్రామప్రజలతో కలసి వచ్చి తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించి , స్వర్గీయ నందమూరి తారక రామ రావు విగ్రహానికి తెలుగుదేశం పార్టీ నాయకులతో కలసి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సంధర్భంగా నరేంద్ర వర్మ మాట్లాడుతూ.రాబోయే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ గెలుపు తథ్యం అని ప్రతి ఒక్కరు కష్టపడి పనిచేయాలని అన్నారు పెదపులుగువారిపాలెం గ్రామము లోని మంచి నీటి సమస్య లేకుండా చేస్తానని ప్రతి ఇంటికి



మంచి కుళాయి ఏర్పాటు చేసే బాధ్యత తనదని అన్నారు. ఇలా గ్రామములోని ప్రతి సమస్యను తన వద్దకు తీసుకువస్తే దానిని పరిష్కరించే బాధ్యత తనదన్నారు ఈ సారి ఎన్నికలల్లో పెదపులుగు వారి పాలెం గ్రామము నుండి 500 మెజారిటీ తెప్పించే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు మీ బిడ్డ గా నన్ను భావించి రాబోయే ఎన్నికలలో తెలుగుదేశం అభ్యర్థిగా వస్తున్న నన్ను భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమములో తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అంగనవాడి కార్యకర్తల సమ్మెకు సంఘీభావం తెలిపిన టిడిపి మాజీ ఇంచార్జ్ వీరభద్ర గౌడ్.

ఆలూరు జనవరి 12 వాస్తవ తెలంగాణ న్యూస్:- ఆలూరు పట్టణంలో క్లస్టర్ పరిధిలోని ఐదు మండలాల అంగన్వాడీ కార్యకర్తలు ఆయాలు 32 రోజులుగా తమ సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ సమ్మెను చేపట్టారు. అయితే వీరి సమ్మెకు ఆలూరు తెలుగుదేశం పార్టీ మాజీ ఇంచార్జ్ వీరభద్ర గౌడ్ సంఘీభావం తెలుపుతూ వారిని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 32 రోజులుగా అంగన్వాడీ అక్కచెల్లెమ్మలు తమ సమస్యలు పరిష్కరించమని ప్రభుత్వానికి డిమాండ్ చేస్తూ చేస్తున్న సమ్మెను ఇంతవరకు ప్రభుత్వం గుర్తించకపోవడం శోచనీయమన్నారు. చాలీచాలని జీతాలతో అంగనవాడి ఉద్యోగులు వారికి ఎన్ని అత్యవసర సమస్యలు ఉన్న ఉ ద్యోగరీత్యా వారి పనులు వారు నిర్వర్తిస్తూ ప్రభుత్వానికి సేవ చేస్తున్నారు. మరి అలాంటి వారికి కంటి తుడుపు చర్యగా ప్రస్తుతం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తాను చేపట్టిన పాదయాత్రలో అక్కచెల్లెమ్మలకిచ్చిన మాట నిలబెట్టుకుంటానని చెప్పి వెయ్యి రూపాయలు జీతం పెంచి అంగన్వాడీలకు నేను ఎంతో మేలు చేశానని గొప్పలు చెప్పుకుంటున్నాడు ప్రస్తుతం ముఖ్యమంత్రి అన్నారు. 4000 రూపాయలు జీతం ఉన్న అంగన్వాడీలకు 10,500 వరకు జీతాలు పెంచిన ఘనత తెలుగుదేశం పార్టీ అన్నారు. అవునా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి కూడా రావడానికి ఎంతో దూరం లేదు మీరు తలుచుకుంటే మూడు నెలలకే మళ్ళీ అధికారంలోకి వస్తాం మా పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మీ సమస్యలను పరిష్కరించే విధంగా ముఖ్యమంత్రిపై ఒత్తిడి తెస్తామని మిమ్ములను ఆదుకునే బాధ్యత మాది అని ఆయన మాట ఇచ్చారు.







కావున ప్రతి అక్క చెల్లెమ్మ తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేసి వేయించి ఘనవిజయం సాధించే విధంగా కృషి చేయాలని కోరారు. అనంతరం అక్క చెల్లెమ్మలకు అల్పాహారంగా బిస్కెట్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కే పి నారాయణస్వామి, అంగన్వాడీ కార్యకర్తలు ఆయాలు, మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లా ప్రెస్ క్లబ్ ఆవిర్భావ దినోత్సవం

బాపట్ల జిల్లా వాస్తవ తెలంగాణ న్యూస్ :బాపట్ల జిల్లా కేంద్రమైన తర్వాత బాపట్ల జిల్లా ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేసి సంవత్సరం పూర్తయింది సందర్భంగా బాపట్లలో విజయలక్ష్మి పురం నందుగల రోటరీ కళ్యాణమండపములో ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బాపట్ల డిఎస్పి టీ వెంకటేశ్వర్లు, బాపట్ల టిడిపి ఇన్చార్జ్ వేగేసేన నరేంద్ర వర్మ , బాపట్ల జనసేన పార్టీ సమన్వాయకర్త నామ వెంకట శ్రీమన్నారాయణ, బిజెపి నాయకులు, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు, జై భీమ్ నియోజకవర్గం అధ్యక్షుడు బడుగు భరత్, మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి శీలం రోషన్ బాబు, సిపిఐ నాయకులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులైన నరాల శెట్టి ప్రకాష్ రావు అదేవిధంగా మరికొన్ని రాజకీయ నాయకులు



మరియు బాపట్ల జిల్లా లోని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులందరికీ ఈ కార్యక్రమానికి హాజరైనారు

# స్వామి వివేకానంద జయంతిని ఘనంగా జరుపుకున్న ఉపాధ్యాయులు.

ఆలూరు జనవరి 12 వాస్తవ తెలంగాణ న్యూస్:- ఆలూరు పట్టణంలోని ప్రభుత్వ బాలుర నెంబర్ 2 పాఠశాల ఆవరణంలో వ్యాయామ ఉపాధ్యాయులు కవి రాజు, చిన్నబాబు, రామస్వామి, చెన్నకేశవ, హసన్, తదితరులు ఎంపీడీవో అల్లా బకాష్ సమక్షంలో స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులతో విద్యార్థులు క్రీడాకారులు కలసి ఘనంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశ ఔన్నత్యాన్ని ప్రపంచ నలుమూలల చాటింపజేసిన మహోన్నత వ్యక్తి స్వామి వివేకానంద అన్నారు. ఆయన జయంతి వేడుకలు జరుపుకొని భాగ్యము మనకు దక్కినందుకు చాలా గర్విస్తున్నామని అన్నారు. కావున ప్రతి ఒక్కరూ స్వామి వివేకానందను స్ఫూర్తిగా తీసుకొని మన జీవితాలను మంచి మార్గంలో నడిచే విధంగా



కృషి చేయాలని వారన్నారు . కార్యక్రమంలో ఆడుదాం ఆంధ్ర ఆటల పోటీలకు హాజరైన క్రీడాకారులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# కోన చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ









బాపట్ల జిల్లా వాస్తవ తెలంగాణ న్యూస్ :కర్లపాలెం మండలం కొత్త నందాయ పాలెం గ్రామంలో కోన చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పెన్షన్ దారులకు బాపట్ల శా-సనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి అందజేసిన దుప్పట్లను పంపిణీ చేస్తున్న ప్రముఖ సినీ రచయిత కోన వెంకట్ . ఆయన వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ సీతారామిరెడ్డి, మండల పార్టీ కన్వీనర్ ఏడుకొండలు, గ్రామ సర్పంచ్ అయ్యప్ప రెడ్డి, వైసీపీ నాయకులు అంజిరెడ్డి, నాగేశ్వ-రరెడ్డి, జిల్లా కార్యదర్శి పరమానంద కుమార్, బీసీ నాయకులు సురేష్, సత్యనారాయణ రెడ్డి, షంషీర్, తాజ్, డానియల్,అమీర్, ఎంపీటీసీ ఆసిఫ్, వార్డ్ మెంబర్ జానీ, మార్పు బెనర్జీ.

# చింతలపూడి నియోజకవర్గ ఇన్చార్జ కంభం విజయరాజు కి ఘనస్వాగతం

చింతలపూడి వాస్తవ తెలంగాణ న్యూస్ : ఏలూరు జిల్లా చింతలపూడి వైయస్సార్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ గా నియమితులైన కంభం.విజయరాజు కి చింతలపూడి నియోజకవర్గంలో వైయస్సార్ పార్టీ శ్రేణుల నుండి ఘనస్వాగతం లభించింది. లింగపాలెం మండలం ధర్మాజీగూడెం నుండి భారీ స్థాయిలో కార్లు ర్యాలీతో రంగాపురం సత్యనారాయణ స్వామి దేవాలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భారీ ర్యాలీ గా కామవరపుకోట మండల కేంద్రం మీదుగా జంగారెడ్డిగూడెం మండలం మద్ది ఆంజనేయ స్వామి ఆలయం వద్ద ర్యాలీ గా కార్యకర్తలు నాయకులు వెళ్లి మద్ది ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు ఈ సందర్భంగా వైయస్సార్ పార్టీ ఇంచార్జ్ కంభం.విజయ రాజు మీడియాతో మాట్లాడుతూ చింతలపూడి నియోజకవర్గ ఇన్చార్జిగా నాకు బాధ్యతలను అప్పగించిన జగన్మోహన్ రెడ్డికి నా జీవితాంతం రుణపడి ఉంటానని, నియోజకవర్గంలో పుట్టి పెరిగిన వ్యక్తిగా స్థానిక సమస్యలపై నాకు పూర్తిగా అవగాహన ఉందని, వైయస్సార్ పార్టీ శ్రేణులు నన్ను గెలిపిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో లేబర్ వెల్ఫేర్ బోర్డు వైస్ చైర్మన్ దయ్యాల.నవీన్ బాబు,చింతలపూడి మార్కెట్ యార్డ్ చైర్మన్ జానకి రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మేడవరపు. అశోక్, చింతలపూడి జడ్పిటిసి



నీరజ, లింగపాలెం వైయస్సార్ పార్టీ మండల అధ్యక్షులు కొఠారి.మోహన్ రావు, ధర్మాజీగూడెం ఎంపీటీసీ మేకల.రాజు, లింగపాలెం మాజీ ఎంపీపీ. మోరంపూడి.జగన్, లింగపాలెం వైస్ ఎంపీపీ మట్టా. సురేష్, వైయస్సార్ నాయకులు ఉప్పలపాటి. వరప్రసాద్, నూతులపాటి శ్రీనివాస్ , అసిలేటి. జయరాజు తదితర పాల్గొన్నారు.

# వైసిపి పాలనలో బీసీ సామాజిక వర్గానికి తీరని అన్యాయం

బాపట్ల జిల్లా వాస్తవ తెలంగాణ న్యూస్ :రాష్ట్రంలో వైసిపి పాలనలో బీసీ సామాజిక వర్గానికి తీరని అన్యాయం జరుగుతోంది తాత జయప్రకాశ్ నారాయణ తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు తెలుగుదేశం పార్టీ బిసి నాయకులతో కలసి ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.రాష్ట్రంలో వైసిపి పాలనలో బీసీ సామాజిక వర్గానికి తీరని అన్యాయం జరుగుతోందని అన్నారు వైసీపీలో బీసీ నేతలకు, ప్రజలకు గౌరవం లేదు. పెద్దిరెడ్డి, విజయసాయిరెడ్డి, సుబ్బారెడ్డి, సజ్జల ముందు బానిసలుగా తలవంచమని చెప్పారు వైసీపీ బీసీ నేతలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. డాక్టర్ సంజీవ్ లాగానే. మరికొద్ది రోజుల్లో చాలా మంది బీసీ నేతలు వైసీపీని వీడనున్నారన్నారు. జగన్ రెడ్డి ప్రభుత్వం తోటి బీసీ ప్రజలకు చేసిందేమీ లేదన్నారు .సంక్షేమ పథకాల ద్వారా డబ్బులు అందజేస్తామని జగన్ రెడ్డి చెబుతుండగా, సీఎం చెబుతున్న దానికి భిన్నంగా ప్రజల ఖాతాలు ఖాళీ అవుతున్నాయి. బీసీ యువతకు సరైన విద్యా ప్రోత్సాహకాలు అందడం లేదన్నారు ఆంధ్రప్రదేశ్ లో అరాచకం కొనసాగుతోంది. రాష్ట్రంలో రాజ్యాంగ వ్యవస్థలన్నీ చిన్నాభిన్నం చేశారన్నారు. సరైన నాయకత్వం లేకపోవడంతో రాష్ట్రంలోని వ్యవస్థలన్నీ అస్తవ్యస్తంగా ఉన్నాయి యువతకు ఉద్యోగాలు లేవు, కొత్త పరిశ్రమలు లేవు మరియు రాష్ట్రంలో ఉన్న పరిశ్రమలు కూడా ఆంధ్రప్రదేశ్‌ను విడిచిపెడుతున్నప్పుడు కొత్త పెట్టుబడులు ఆకర్షించబడలేదు.యువతకు ఉద్యోగాలు లేవు, కొత్త పరిశ్రమలు లేవు




మరియు రాష్ట్రంలో ఉన్న పరిశ్రమలు కూడా ఆంధ్రప్రదేశ్‌ను విడిచిపెడుతున్నప్పుడు కొత్త పెట్టుబడులు ఆకర్షించబడలేదన్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కంటే అప్పులవైపు అడుగులు వేస్తోంది. పార్టీలో బీసీలకు సరైన గౌరవం లేదు. జగన్. రెడ్డి బీసీలకు చేసిందేమీ లేదన్నారు. వైసీపీ పార్టీలో బీసీలకు రాజకీయ భవిష్యత్తు లేదన్నారు ఈ కార్యక్రమములో తోట నారాయణ, గొలపల శ్రీనివాసరావు, పరిసా రమేష్ గౌడ్, వడ్లమూడి వెంకటేశ్వరులు, ఉప్పాల కృష్ణ గౌడ్, గుడిపల్లి సాంబశివ రావు, కొల్లూరి వెంకటరావు, మురళి , కర్రీ మునేశ్వర రావు, వక్కముంతల హనుమాజీ,కర్పూరపు మురళి మరీదు వెంకటేశ్వర్లు, సురగాని శేఖర్ తదితరులు పాల్గొన్నారు

# స్వామి వివేకానంద కి నివాళులర్పించిన ఎమ్మెల్యే మర్రి, కార్పొరేటర్ సునీత రాము యాదవ్

వాస్తవ తెలంగాణ రిపోర్టర్ మల్కాజిగిరి :స్వామి వివేకానంద 161 వ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం గౌతమ్ నగర్ డివిజన్ లోని గౌతమ్ నగర్ లోని వివేకానంద విగ్రహానికి మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ లు పాల్గొని పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశాన్ని ప్రేమించడం ఎలాగో, ఉద్ధరించడం ఎలాగో నేర్పిన మహానాడు స్వామి వివేకానంద అని దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఎన్ జగదీష్ గౌడ్, సీనియర్ నాయకులు రాము యాదవ్, సిద్ధి రాములు, బాచి, నర్సింగ్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా పాలన దరఖాస్తులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ జెడెంగే హనుమంతు కొడింబా

రామన్నపేట - వాస్తవ తెలంగాణ న్యూస్ : అభయ హస్తం ఆరు గ్యారంటీల పథకంలో భాగంగా ప్రజా పాలన కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులు ఆన్లైన్ లో జాగ్రత్త గా చేయాలని అధికారులకి జిల్లా కలెక్టర్ జెడెంగే హనుమంతు కొడింబా పలు సూచనలు చేశారు. శుక్రవారం రామన్నపేట మండల తహశీల్దార్, ఎంపిడిఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన దరఖాస్తుల ఆన్లైన్ విధానం ను పరిశీలించారు. ఆన్లైన్ చేసిన దరఖాస్తులను జాగ్రత్త గా భద్రపరచాలి సూచించారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ రమణి, తహశీల్దార్ లాల్ బహుదూర్, ఎంపిడిఓ జి. జలెందర్ రెడ్డి, తదితర అధికారులు పాల్గొన్నారు.



# నూతన బైక్ షోరూంను ప్రారంభించిన ఎమ్మెల్యే మర్రి, కార్పొరేటర్ సునీత రాము యాదవ్

వాస్తవ తెలంగాణ రిపోర్టర్ మల్కాజ్గిరి :గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని హనుమాన్ పేట్ బస్టాండ్ వద్ద శుక్రవారం కృప బైక్స్ ఎంటర్ ప్రైజెస్ షోరూమ్ ను ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ లు బైక్ షోరూం నిర్వాహకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినియోగదారులకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ, వారికి మంచి సర్వీసును అందిస్తూ, వినియోదారుల మన్ననలను పొందుతూ, వ్యాపార రంగంలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రాము యాదవ్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# వాగ్దేవి జూనియర్ కళాశాల లో ముగ్గులు పోటీలో పాల్గొన్నఖేడ్ ఎమ్మెల్యే సతీమణి అనుపమ రెడ్డి

సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో రిపోర్టర్ జనవరి 12 వాస్తవ తెలంగాణ న్యూస్):సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో నారాయ-ణఖేడ్ పట్టణం పరిధిలో శుక్రవారం వాగ్దేవి జూనియర్ కళాశాల లో విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి నారాయణఖేడ్ నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ పి సంజీవ్ రెడ్డి సతీమణి అనుపమ రెడ్డి పాల్గొని ముగ్గుల పోటీలో విజేతలకు బహుమతులు అందజేయడం జరిగింది.అనంతరం విద్యార్థుల ప్రతిభను మెచ్చుకొని వ్యక్తిగతంగా నగదు రూపంలో బహు-మతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రవీందర్, మరియు ఉపాధ్యాయులు బృందం, విద్యార్థులకు



తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీఎల్ కంపెనీ విస్తరణకు అనుమతి ఇవ్వద్దు

### కలెక్టరేట్ లో వినతి పత్రం అందజేత

రామన్నపేట - వాస్తవ తెలంగాణ న్యూస్ : ఎంపీఎల్ కంపెనీ విస్తరణకు అనుమతి ఇవ్వోద్దని, ప్రజాభిప్రాయ సేకరణ జరగకుండా ఆపివేయాలని, అనుమతిచ్చి ప్రజల ప్రాణాలతో చేయగాటం అడోద్దని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. వెలిమినేడు గ్రామం చిట్యాల మండలంలోని సర్వేనెంబర్ 302 లో గల భూమిలో వేస్తున్నటువంటి స్టీల్ ఫ్యాక్టరీ విస్తరణకు అనుమతి ఇవ్వకూడదని అనుమతి ఇచ్చినచో అక్కడ వెలువడే నల్లటి దుమ్ము ధూళి చెట్లపై పడి గర్భిణీ స్త్రీలకు చిన్న పిల్లలకు వన్యప్రాణులకు మూగజీవాలకు అక్కడ వ్యవసాయం చేసుకునే రైతుల పొలాలకు పంటలకు తోటలకు అన్నిటికీ నష్టం వాటిల్లుతుందని, ఇంత మునుపు ఇలాగే ఇదే స్టీల్ ఫ్యాక్టరీ పై పొల్యూషన్ కంట్రోల్ బోర్డులో కేసు వేయడం జరిగిందని, అప్పటికేసు ఇప్పటికీ పరిష్కరించకుండానే మళ్లీ కొత్త దానికి పర్మిషన్ ఇవ్వడానికి ప్రజాప్రతి సేకరణ పెట్టి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. ఇటువంటి కంపెనీలను పర్మిషన్ ఇవ్వకూడదని శుక్రవారం నాడు బొంతల అంజిరెడ్డి, సింగల్ విండో వైస్ చైర్మన్ కొంపెల్లి వెంకటరెడ్డి, ఆంజనేయ



స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ మాజీ చైర్మన్ అంతటి సత్తయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ వర్కింగ్ ప్రెసిడెంట్ అంతటి మల్లేష్ గౌడ్, నల్గొండ జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు మరియు వెల్దిసత్తిరెడ్డి కాంగ్రెస్ నాయకులు అందరూ ఈరోజు జిల్లా కలెక్టర్ మరియు కాలుష్య నియంత్రణ మండలి నల్గొండ పబ్లిక్ హియరింగ్ ఆపాలని వినతి పత్రం అందజేయడం జరిగిందని ఒక ప్రకటనలో తెలిపారు.

# నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం

### డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్

రామన్నపేట - వాస్తవ తెలంగాణ న్యూస్ : నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని, నిరుద్యోగులు చనిపోవడానికి ఈ దరిద్రపు పాలనే కారణమని డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్ మండిపడ్డారు. శుక్రవారం భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ నల్గొండ జిల్లా కమిటీ సమావేశం స్థానిక దొడ్డి కొమరయ్య భవన్లో డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కామ్రేడ్ గద్దపాటి సుధాకర్ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ కోట రమేష్ పాల్గొని అనంతరం మాట్లాడుతూ గత ప్రభుత్వం నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం మాడి అనేకమంది నిరుద్యోగులు చనిపోవడానికి కారణమైందన్నారు సకాలంలో ఉద్యోగ నోటిఫికేషన్లు వెయ్యక కాలయాపన చేసి టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీ జరిగిన స్పందించి నిరుద్యోగులకు న్యాయం చేయకపోవడంతో బిఆర్ఎస్ ప్రభుత్వం పతనం అయిందన్నారు. ఈ నూతన సంవత్సరంలో కొత్త ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ ప్రకటించి ఉద్యోగ కల్పన సంవత్సరంగా చేయాలని, నూతన ప్రభుత్వాన్ని కోరారు నిరుద్యోగుల




కుటుంబాల్లో వెలుగులు నింపాలన్నారు అదేవిధంగా కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని, యువతను మోసం చేస్తుందన్నారు రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వానికి పట్టిన గతే కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వానికి పడుతుందన్నారు. ఈ సమావేశంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్, డివైఎఫ్ఐ జిల్లా నాయకులు ఎండి అక్రమ్, పాలాధి కార్తీక్, కర్లపూడి రాము, అవిశెట్టి కిరణ్, గుండాల నరేష్, నాగయ్య శివ, తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు మాజీ ఎంపీ

సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో రిపోర్టర్ జనవరి 12 వాస్తవ తెలంగాణ న్యూస్:కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గంలో వెలగనుర్ గ్రామంలో శుక్రవారం ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న లిటీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు జహీరాబాద్ మాజీ పార్లమెంట్ సభ్యులు సురేష్ షేట్కార్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు శంకరాయస్వామి, గ్రామ పెద్దలు గ్రామస్తులు యువత యువకులు తదితరులు పాల్గొన్నారు.



# స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించిన

### తెలంగాణ విద్యార్థి పరిషత్(టిజివిపి)

ఆర్మూర్, జనవరి 12 వాస్తవ తెలంగాణ న్యూస్ :తెలంగాణ విద్యార్థి పరిషత్ (టిజివిపి) అధ్వర్యంలో స్వామి వివేకానంద 161 వ జయంతి సందర్భంగా తెలంగాణ విద్యార్థి పరిషత్ నగర అధ్యక్షులు అఖిల్ అధ్వర్యంలో స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ స్వామి వివేకానంద భారతదేశాన్ని జాగృతము చెయ్యడమే కాకుండా అమెరికా ఇంగ్లాండులలో యోగ వేదాంత శాస్త్రములను తన ఉపన్యాసముల ద్వారా వాదనల ద్వారా పరిచయము చేసిన ఖ్యాతి అతనికి ఉంది. గురువు కోరిక మేరకు అమెరికాకు వెళ్ళి ఎన్నో ఉపన్యాసాలు చేశాడు. ప్రతి ఒక్క విద్యార్థి మహనీయుని బాటలో నడవాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుజిత్ మహేశ్ నిఖిల్ సాయి తదితరులు పాల్గొన్నారు




# ఖేడ్ లో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న వైద్య ఆరోగ్యశాఖ మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహ

### ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవ్ రెడ్డి

సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో రిపోర్టర్ జనవరి 12 వాస్తవ తెలంగాణ న్యూస్):ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు సందర్భంగా సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో నారాయణఖేడ్ పట్టణం పరిధిలో వైద్య ఆరోగ్యశాఖ మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహ ఆధ్వర్యంలో నారాయణఖేడ్ నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ పి సంజీవ్ రెడ్డి చేతుల మీదుగా కేక్ కటింగ్ పీఎస్ఆర్ వారికి తినిపించిన దామోదర్ రాజనర్సింహ ప్రియాంక గాంధీ జన్మదినం సందర్భంగా కార్యకర్తలకు నేతల కు శుభాకాంక్షలు తెలియజేసిన దామోదర్ రాజనర్సింహ గారు %జూంతీ% చేతుల మీదుగా ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవ రెడ్డి మాట్లాడుతూ ...భారతదేశానికి ఎకతటిపై తెచ్చి స్వతంత్రం తెచ్చిన ఘనత వీరి కాంగ్రెస్ కుటుంబానికి దక్కిందని అలాగే ఆకాండ భరత్ నిర్మాణం కోసం రాహుల్ గాంధీ గారు కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు చేపట్టిన భరత్ జోడో యాత్రలో తోడుగా ఉండి



తెలంగాణ లో ప్రభుత్వం ఏర్పాటు లో కీలక బాధ్యత వహించిన ప్రియాంక గాంధీకే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి పి చంద్రశేఖరరెడ్డి మున్సిపల్ కౌన్సిలర్లు మండలం జిల్లా . కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# స్వామి వివేకానంద కి నివాళులర్పించిన ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవ్ రెడ్డి

సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో రిపోర్టర్ జనవరి 12 వాస్తవ తెలంగాణ న్యూస్):స్వామి వివేకానంద 161 వ జయంతిని పురస్కరించుకొని నారాయణఖేడ్ నియోజకవర్గంలో నారాయణఖేడ్ పట్టణం పరిధిలో శుక్రవారం స్వామి వివేకానంద విగ్రహానికి నారాయణఖేడ్ నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ పి సంజీవ్ రెడ్డి పాల్గొని సమ పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవ్ రెడ్డి మాట్లాడుతూ... భారతదేశాన్ని ప్రేమించడం ఎలాగో, ఉద్ధరించడం ఎలాగో నేర్పిన మహానాడు స్వామి వివేకానంద అని దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# యుగపురుషుడు స్వామి వివేకానందుడికి ఘన నివాళి

వాస్తవ తెలంగాణ రిపోర్టర్ మల్కాజ్గిరి :స్వామి వివేకానంద 161 వ జయంతి సందర్భంగా,వివేకానంద రైసింగ్ సొసైటీ ఆధ్వర్యంలో మల్కాజిగిరి నియోజకవర్గం గౌతంనగర్ డివిజన్ పరిధిలోని వీధి నంబరు 28లో గల, స్వామి వివేకానంద విగ్రహం వద్ద, వివేకానంద స్వామి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వివేకానంద రైసింగ్ సొసైటీ ప్రతినిధులు స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు.ఈ సందర్భంగా వివేకానంద రైజింగ్ సొసైటీ అధ్యక్షుడు కుమ్మరి రాజు మాట్లాడుతూ నేటి యువత వివేకనందుడిని ఆదర్శంగా తీసుకొని అతని అడుగుజాడల్లో నడుస్తూ భారతదేశం ఖ్యాతిని పెంచాలని అన్నారు.వివేకానంద రైసింగ్ సొసైటీ ప్రతినిధులు భారతీయులందరికీ జాతీయ యువ దినోత్సవ శభాకాంక్షలు తెలియజేశారు.కార్యక్రమంలో వివేకానంద రైసింగ్ సొసైటీ ప్రతినిధులు మహమ్మద్ రషీద్,ఉదారి



సత్యనారాయణ యాదవ్, కొలుమల లక్ష్మణరావు,శంకర్, శ్రీనివాస్ చారి, దశరథ్, లచ్చయ్య, శ్రావణ్ కుమార్ తో పాటు స్థానికులు ,తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టరేట్లో సంక్రాంతి సంబరాలు

బాపట్ల జిల్లా వాస్తవ తెలంగాణ న్యూస్ :బాపట్ల జిల్లా కలెక్టరేట్లో ది 12.01.2024 నా అనగా నిన్నటి రోజున "సంక్రాంతి సంబరాలు" నిర్వహించినారు బాపట్ల జిల్లా కలెక్టరేట్ ఆవరణలో ఎంతో శోభాయ-మానంగా సంక్రాంతి సంబరాలు జరిపించిన కలెక్టరేట్ ఉద్యోగులు సంబరాలలో ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ పి రంజిత్ భాష , బాపట్ల జిల్లా ఎస్పీ వసూల్ జిందాల్, బాపట్ల శాసనసభ్యులు కోన రఘుపతి దంపతులు తదితరులు పాల్గొన్నారు.



# చలి తీవ్రత నుండి నారుమడలను కాపాడుకుందాం

వాస్తవ తెలంగాణ పుల్కల్ మండలంలోని ఇసోజి పేట గ్రామంలో ఏరువాక కేంద్రం సమన్వయకర్త కె రాహుల్ కర్మ మరియు వ్యవసాయ అధికారి మనిషా ఇసోజిపేట గ్రామంలో నారుమడులను సందర్శించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్త మాట్లాడుతూ ప్రస్తుతము చలి తీవ్రత రాత్రివేళల్లో ఎక్కువ ఉన్నందున నారమడులు సరిగ్గా పెరగకపోవడంతో ఎర్రబారి నష్టం జరుగుతుందని గమనించారు .దీని నివారణకు వెదురు బొంగులు. కర్రల సహకారంతో పాలే దిన్ కవర్ల సహాయంతో రాత్రి సమయంలో కప్పి ఉంచి ఉదయం తీసివేయాలని మరియు రాత్రి వేళలో నారుమడిలో నీరు నిండుగా ఉంచి తెల్లవారుజామున తీసి కొత్తనీరు పెట్టాలన్నారు .అలాగే నారుమడి 10నుంచి 12 రోజుల దశలో నారు ఆరోగ్యంగా పెరగడానికి పై పాటుగా ఒక కిలో యూరియాతో పాటుగా రెండు గ్రాముల కార్బన్డిజం మరియు న్యూ కో జంబు మందును కలిపి పిచికారి చేయాలన్నారు. అదే విధంగా నారు ఎర్రబారినట్లు గమనించినట్లయితే జింక్ సల్ఫేట్ లీటర్ నీటికి 2 గ్రాముల పిచికారి చేయాలని తెలియజేయడం



జరుగుతుందని ఆయన అన్నారు. రైతులు ఇలా చేయడం వలన మంచి ఫలితాలను పొందవచ్చని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.ఈ.ఓ మనిషా రైతు గొల్ల వెంకటేశం. చాకలి శ్రీనివాస్ రైతులు పాల్గొన్నారు

# పలు జిల్లాల మత్స్యకారులకు చాపల మేత తయారీ విధానం పై శిక్షణ కార్యక్రమం

జనవరి 12 కూసుమంచి వాస్తవ తెలంగాణ:మత్స్య పరిశోధన స్థానం, పాలేరు, పి.వి నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయము హైదరాబాదు వారి ఆధ్వర్యంలో, జాతీయ మత్స్య అభివృద్ధి మండలి వారి ఆర్థిక సహకారంతో, తెలంగాణ మత్స్య కారులకు జరుగుతున్న "చేపల మేత తయారీ విధానం మరియు యాజమాన్యం" అను అంశంపై 3 రోజుల నైపుణ్య అభివృద్ధి శిక్షణా కార్యక్రమం 3వ రోజు విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో ఖమ్మం, సూర్యాపేట, భద్రాద్రికొత్తగూడెం, జనగాం, రాజన్న సిరిసిల్ల, మెదక్, నల్లగొండ మరియు కరీంనగర్ జిల్లాల నుంచి 25 మంది మత్స్య కారులు హాజ-రైనారు.ఈరోజు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన శ్రీ జి. ప్రసాద్ గారు యూనియన్ బ్యాంక్ మేనేజరు పాలేరు శాఖ మాట్లాడుతూ. తెలంగాణలోని వివిధ జిల్లాల నుంచి విచ్చేసిన మత్స్య రైతాంగం ఈ మూడు రోజులుగా మత్స్య పరిశోధన స్థానం వారు కల్పిస్తున్న ఈ శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగపరచుకొని మీతో పాటు మీ చుట్టుపక్కల ఉండే ఆసక్తి ఉన్న రైతులందరికీ ప్రోత్సహించి మరియు బ్యాంకులో అందిస్తున్న వివిధ స్కీములను సద్వినియోగపరచుకొని మన రాష్ట్రంలో మత్స్య రంగాన్ని మరింత అభివృద్ధి దిశలో తీసుకెళ్ళుతారని ఆశిస్తున్నాను అని తెలిపారు.అదేవిధంగా మీ మత్స్యకారులందరూ చేపలు తినడమే కాకుండా చేపలు పెంచే విధానాన్ని పదిమందికి తెలపాలని కోరారు.డాక్టర్ ఎం. శ్యామ్ ప్రసాద్, సీనియర్ శాస్త్రవేత్త మరియు హెడ్ గారు మాట్లాడుతూ.ఈ చేపల మేత తయారీ మరియు యాజమాన్యం అను శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగపరుచుకొని రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాలు అందిస్తున్న వివిధ సబ్సిడీ స్కీముల సహాయంతో



మత్స్య రంగంలో మరింత ముందుకు పోగలరని తెలిపారు.శ్రీమతి ఎం. అనూష అసిస్టెంట్ ప్రొఫెసర్ మత్స్య కళాశాల పెబ్బేరు గారు చేపల మేత భద్రపరచడంలో తీసుకోవలసిన మెలకువలు అనే అంశంపై మాట్లాడుతూ ఫీడ్ భద్రపరిచేటప్పుడు భూజు మరియు శిలీంద్రాలు ఆశించకుండా పాటించవలసిన జాగ్రత్తలను గురించి క్లుప్తంగా మత్స్యకారులకు వివరించారు.శ్రీ టి. జగన్ న్యూట్రియంట కంపెనీ ఫిష్ ఫీడ్ సేల్స్ మేనేజర్ గారు "ఫిష్ ఫీడ్ ప్లాంట్ కన్స్ట్రక్షన్ మరియు ఎకనామిక్స్" అనే అంశం పై మాట్లాడుతూ... ఫిష్ ఫీడ్ ప్లాంట్ ఏర్పాటుకు కావలసిన వసతులు, ముడి సరుకులు మరియు దాంట్లో ఉండే లాభనష్టాల గురించి క్షుణ్ణంగా మత్స్య రైతులకు వివరించారు.చివరిగా మత్స్య రైతులకు ప్రశంస పత్రాలను అందజేశ-ారు.

# మరకత శ్రీ లక్ష్మీ గణపతి స్వామివారికి సువర్ణ పుష్పార్చనాలు

వాస్తవ తెలంగాణ న్యూస్/అల్వాల్,(జిహెచ్ఎంసి): మరకత శ్రీ లక్ష్మీ గణపతి దేవస్థానం కానాజిగూడ లో శుక్రవారం స్వామివారికి సువర్ణ పుష్పార్చన గా వించిన ఆలయ వ్యవస్థాపకులు కార్యనిర్వాహకులు డాక్టర్ సత్యనారాయణ శాస్త్రి ప్రపంచంలోనే అత్యంత విశిష్టమైన అరుదైన మరకతమ తో మలిచిన శ్రీ లక్ష్మీ గణపతి స్వామిని దర్శించుకున్నచొ ఆరోగ్యం కీర్తి ప్రతిష్టలు ఐశ్వర్య అభివృద్ధి మనశాంతి ఉద్యోగ వివాహ సంతాన ప్రాప్తి కలుగుతుందని ఆయన తెలిపారుచారు చిలకలగూడ చౌరస్తా బసవ తారక క్యాన్సర్ హాస్పిటల్ వద్ద ఎందరో అన్నార్తులకు అన్న ప్రసాద వితరణ జరుగుతుందని తెలియపరిచారు ఆలయ అభివృద్ధికి ఎవరైనా దాతలు ముందుకు వచ్చి విరాళాలు అందించవచ్చని భక్తులను కోరారు.



# స్వామి వివకానందుని స్ఫూర్తితో కదాలాలి

**కొహీర్ మండల బీజేపీ అధ్యక్షులు వైద్యనాథ్**

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ వాస్తవ తెలంగాణ ప్రతినిధి:జహీరాబాద్ నియోజకవర్గం పద్మశాలి భవన్ లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో కోహీర్ బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు అధ్యక్షులు వైద్యనాథ్ రక్తదానంమే ప్రాణదానం స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకోని సమాజ సేవలో భాగస్వాములు స్వామి వివేకానంద 161 వ జయంతి సందర్భంగా ఆయన పాల్గొని వారు మాట్లాడుతూ మందలో ఒకరిగా ఉండకు వందలో ఒకరిగా ఉండడానికి ప్రయత్నించు బలమే జీవనం బలహీనతే మరణం కెరటం నా ఆదర్శం లేచిపడుతున్నందుకు కాదు పడి లేచినందుకు శక్తి అనేది డబ్బులు లేదు మంచితనంలో పవిత్రతలో ఉంది అని ఎన్నో స్ఫూర్తి వంతమైన సందేశాలు అందించారని వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కొహీర్ బిజెపి మండల అధ్యక్షులు వైద్యనాథ్ తదితరులు పాల్గొన్నారు.






# గోదావరి అగ్రి గంగా ప్రాడక్ట్స్ భూమి పూజలో పాల్గొన్న రోగ్యశాఖ మంత్రివర్యులు దామోదర రాజనర్సింహ

**ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవ్ రెడ్డి**

సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో రిపోర్టర్ జనవరి 12 వాస్తవ తెలంగాణ న్యూస్) :సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గంలో న్యాల్కల్ మండలం రాఘవ పూర్ %ఉ% మాటూర్ శివారులో శుక్రవారం గోదావరి అగ్రి గంగా ప్రొడక్ట్స్ భూమి పూజలో పాల్గొన్న ఆరోగ్య శాఖ మంత్రివర్యులు దామోదర రాజనర్సింహ మరియు ఖేడ్ నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ పి సంజీవ్ రెడ్డి, జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు బీబీ పాటిల్, టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు మాజీ ఎంపీ సురేష్ షెట్కార్ చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.అనంతరం ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవ్ రెడ్డి మాట్లాడుతూ.... రైతులకు మేలు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం అని మంజీరా తీరం నా ఈ ప్రాజెక్టు విచేయడం ఇక్కడి రైతుల అదృష్టం అన్నారు. రైతు మేలు జరిగితే ప్రజలందరికి మేలు జరిగినట్టు అని వారు తెలిపారు. ఈ షుగర్ కెన్ వల్ల. ప్రత్యక్ష%శీ%గా కానీ పరోక్షంగా గాని 5000 మంది నిరుద్యోగలకి ఉపాధి అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి పరిసరాల నియోజకవర్గం మండలం జిల్లా పరిషత్




నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు అభిమానులు ప్రభుత్వ అధికారులు వివిధ శాఖలకు చెందిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆడపిల్ల తల్లిదండ్రులకు అండగా కళ్యాణ లక్ష్మి

**ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవ్ రెడ్డి**

సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో రిపోర్టర్ జనవరి 12 వాస్తవ తెలంగాణ న్యూస్):సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో నారాయ-ణఖేడ్ పట్టణం పరిధిలో శుక్రవారం సిర్గాపూర్ మండలం యొక్క కడపల్ గ్రామానికి సరోజ, సువార్త. రహీమ్ సాబ్ కుమార్తె కళ్యాణ లక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవ్ రెడ్డి చేతుల మీదుగా మంజూరైన లబ్ధిదారులు కుటుంబాన్ని అందజేశారు.అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవ్ రెడ్డి మాట్లాడుతూ. నిరుపేద ఆడపిల్ల తల్లిదండ్రులకు ఈ పథకం అనేది ఒక వరం లాంటిది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో యాదవ్ రెడ్డి మాజీ సర్పంచ్. మున్సిపల్ కౌన్సిలర్స్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# మిరప తోటలను పరిశీలించిన కృషి విజ్ఞాన్ కేంద్ర శాస్త్రవేత్తలు మరియు వ్యవసాయ అధికారులు

జనవరి 12 కూసుమంచి వాస్తవ తెలంగాణ :పత్రిక ప్రకటన ఈరోజు కూసుమంచి మండలం లోని గోపాలరావుపేట గ్రామం లో మిరప పంట ను క్షేత్ర స్థాయిలో రాష్ట్ర ఉద్యాన యూనివర్సిటీ, కృషి విజ్ఞాన్ కేంద్ర (కె వీ కె )శాస్త్రవేత్తలు మరియు సంబంధిత అధికారులు పరిశీలించి ప్రస్తుతం మిరప లో ఉన్న తెగుళ్ళు, చీడ పురుగులు తద్వారా తగ్గిన దిగుబడు ల గురుంచి రైతులను అడిగి తీసుకున్నారు. అలాగే ప్రస్తుత పరిస్థితి లో మిరప సాగు లో తీసుకోవలసిన జాగ్రత్తలు, ఎర-ువుల యాజమాన్యం పురుగు మందుల పిచికారీ పై రైతులకు అవగాహనా కల్పించారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర ఉద్యాన యూనివర్సిటీ శాస్త్రవేత %ు%. సురేష్ రావు, శాస్త్రవెత్త %ఎ%.రవికుమార్, ఉద్యాన శాఖ %ఎు% వేణుగోపాల్, వ్యవసాయ శాఖ మోహన్ రెడ్డి,పాలేరు విజయ్ చంద్ర, పాలేరు ఉద్యాన అధికారి %జూ%. అపర్ణ, కూసుమంచి మరియు ఏ ఈ ఓ లు, రైతులు



పాల్గొన్నారు.

# భవిష్య భారత్ అధ్వర్యంలో రక్తదాన శిభిరం

సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో రిపోర్టర్ జనవరి 12 వాస్తవ తెలంగాణ న్యూస్ :సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో మనూర్ మండలం రాయిపల్లి యూత్ ట్రైనింగ్ సెంటర్ లో జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో దాదాపు 30 మంది దాతలు స్వచ్ఛందంగ వచ్చి రక్తదానం చేశారు. గ్రామీణ ప్రాంతాలలో అవగాహన పెంపొందించాలి అనే ఉద్దేశ్యంతో రాయిపల్లి గ్రామంలో కార్యక్రమాన్ని నిర్వహించామనిఈ కార్యక్రమాన్ని నారాయణఖేడ్ బ్లడ్ డోనర్స్ వారి సహకారంతో నిర్వహించామని భవిష్య భారత్ సభ్యులు జహంగీర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అసద్, జహీర్, నారాయణఖేడ్ బ్లడ్ డోనర్స్ వ్యవస్థాపకులు ముజాహెద్ చిస్తీ, ప్రధాన కార్యదర్శి కార్తీక్ శెట్కార్, సభ్యులు సంతోష్ రావు పాటిల్, కృష్ణ, సామాజిక సేవకర్త ఓం ప్రకాష్,



నారాయణఖేడ్ ఏరియా ఆసుపత్రి వైద్యులు శ్రీరంగం, సంగారెడ్డి బ్లడ్ బ్యాంకు కౌన్సిలర్ విజయ్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి కూలీల బ్యాంక్ అకౌంట్ ను ఆధార్ కార్డుకు అనుసంధానం చేయాలి

జనవరి 12 కూసుమంచి వాస్తవ తెలంగాణ:ఉపాధి కూలీల బ్యాంక్ అకౌంట్ ను ఆధార్ కు సక్రమంగా అనుసంధానం చేయాలి అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గోకినే పల్లి వెంకటేశ్వరరావు డిమాండ్. జాతీయ గ్రామీణ ఉపాధిహామీ చట్టంలో పనిచేస్తున్న వ్యవసాయ కార్మికులకు ఆధార్ కార్డును బ్యాంక్ అకౌంట్కు అనుసంధానం చేయడంలో జాప్యం చేయకుండా సక్రమంగా చేయాలని అవకతవకలు జరగకుండా చూడాలని అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గోకినే పల్లి వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. శుక్రవారం ఖమ్మంలో రామ నర్స-య్య విజ్ఞాన కేంద్రంలో అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు ఆర్ శివలింగం అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశమునకు గోకినే పల్లి వెంకటేశ్వరరావు ముఖ్య వక్తగా హాజరై ప్రసంగిస్తూ, వ్యవసాయ కార్మికులకు రోజుకు 600 రూపాయలు వేతన ఇవ్వాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అదేవిధంగా కనీస వేతనాలు చట్టం ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ప్రమాదాలలో గాయపడిన కూలీలకు బీమా సౌకర్యం కల్పించాలని, ప్రథమ చికిత్స ఏర్పాట్లు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పనులను వ్యవసాయ రంగానికి అనుసంధాన్నించటం విరమించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.



ఈ సమావేశంలో జిల్లా నాయకులు కంకణాల అర్జున్ రావు,రెంటాల యాదగిరి, సోమనపల్లి వెంకటేశ్వర్లు,కూరాకుల నరసయ్య,తదితరులు పాల్గొన్నారు.ఏ ఐ పీకేఎంఎస్ జిల్లా కార్యదర్శిగా తిమ్మిడి హనుమంతరావు ఎన్నిక అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శిగా 9 హనుమంతరావును సమావేశం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అంత ముందు జిల్లా కార్యదర్శిగా కొనసాగిన బందెల వెంకయ్యను రిలీజ్ చేయటం జరిగింది.

# స్వామి వివకానందుని స్ఫూర్తితో యువత కదాలాలి

రామన్నపేట - వాస్తవ తెలంగాణ న్యూస్ :యువత స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకోని సమాజ సేవలో భాగస్వాములు కావాలని సామజిక కార్యకర్త వేముల సైదులు కోరారు.కక్కిరేణి గ్రామంలో ఎర్రగడ్డ సెంటర్ లో స్వామి వివేకానంద 161 వ జయంతి సందర్భంగా ఆయన పాల్గొని వారు మాట్లాడుతూ మందలో ఒకరిగా ఉండకు వందలో ఒకరిగా ఉండడానికి ప్రయత్నించు బలమే జీవనం బలహీనతే మరణం కెరటం నా ఆదర్శం లేచిపడుతున్నందుకు కాదు పడి లేచినందుకు శక్తి అనేది డబ్బులు లేదు మంచితనంలో పవిత్రతలో ఉంది అని ఎన్నో స్ఫూర్తి వంతమైన సందేశాలు అందించారని వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.ఈ



కార్యక్రమంలో కన్నెబోయిన యాదయ్య , లింగస్వామి ,పిండి సైదులు నడిగోటి నరేష్ , చింతల నరేందర్ , నీల విగ్నేష్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించిన శ్రీ గాయత్రి ఇంగ్లీషు మీడియం స్కూల్ విద్యార్థులు

సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో రిపోర్టర్ జనవరి 12 వాస్తవ తెలంగాణ న్యూస్) :సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో నారాయ-ణఖేడ్ పట్టణంలోని స్థానిక శ్రీ గాయత్రి ఇంగ్లిషు మీడియం పాఠశాలలో ముందస్తు సంక్రాంతి పండుగ సంబరాలను జరుపుకున్నారు.. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ముగ్గులు మరియు గాలి పటాల పోటీలు నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులు రంగు రంగుల ముగ్గులు వేసి పండుగ వాతావరణని నెలకొల్పరు అలాగే అబ్బాయిలు గాలి పటాలు ఎగురవేశారు ఈ కార్యక్రమని ఉద్దేశించి పాఠశాల కరస్పాండెంట్ సిద్దరెడ్డి మాట్లాడుతూ... పండుగలు మన దేశ సంస్కృతి సంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనం అని అన్నారు ఈ రంగు రంగుల ముగ్గులు మన జీవితలొ రంగుల మయం కావాలి అని అన్నారు తదనంతరం పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ స్వర్ణ లత,



రవి విజయ్ పల్, జ్యోతి, వైశాలి, అర్చన పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు..

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala ,(M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph: 8499902850/ RNI NO:TEL TEL02028